APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

## నేటి నుంచి సోయాబీన్ కొనుగోళ్లు : మంత్రి తుమ్మల

మొంథా తుపాను నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, పత్తిలో తేమ శాతం పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. బుధవారం నుంచి సోయాబీన్‌ను మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ఆయన వెల్లడించారు. మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో తుమ్మల మాట్లాడారు. 'భారీ వర్షాలు, చలి వల్ల పత్తిలో తేమ శాతం పెరుగుతోంది. మద్దతు ధరకు ప్రామాణికంగా ఉండే 8-10 శాతం తేమ సాధ్యం కావడంలేదు. తేమ 20శాతం ఉన్నా కొనుగోళ్లు జరపాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరాను.

## విజయవాడలో భారీ వర్షసూచన ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

విజయవాడ: మొంథా తుపాను ప్రభావంతో విజయవాడలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. నగరంలో 16.2 సెం.మీ వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. తీవ్రత ఎక్కువగా ఉంటే దుకాణాలు, వాణిజ్య సంస్థలు మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ షాపులు, కూరగాయలు, పాల విక్రయ దుకాణాలు తెరుచుకోవచ్చని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 41 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొండపై నివసిస్తున్న ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్, వీఎంసీ ప్రధాన కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లో 9154970454, వీఎంసీ కార్యాలయంలో 08662424172, 08662422515, 08662427485 నంబర్లను ఏర్పాటు చేశారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | బుధవారం, 29 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 62 | పేజీలు 12 | వెల : 5/-



## మాజీ మంత్రి హరీశ్‌రావుకు పితృ వియోగం

**వృద్ధాప్య సమస్యలతో కన్నుమూసిన తన్నీరు సత్యనారాయణ ● నివాళులర్పించిన భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్**

**నీలగిరివార్త:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ(75) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్ విల్లాస్‌లో మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. సత్యనారాయణ..భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ 7వ సోదరి భర్త. ఆయనకు హరీశ్‌రావుతో పాటు మహేశ్‌రావు సంతానం. సమాచారం తెలిసిన వెంటనే కేసీఆర్ ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రం నుంచి బయల్దేరి కోకాపేట చేరుకున్నారు. సత్యనారాయణ పార్థివ దేహం వద్ద పుష్పాంజలి ఘటించారు. హరీశ్‌రావు, సోదరి లక్ష్మి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. బావతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు కేసీఆర్ సతీమణి శోభ, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. హరీశ్‌రావును ఓదార్చారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సహా పార్టీ కార్యక్రమాలన్నింటినీ భారత రాష్ట్ర సమితి రద్దు చేసుకుంది. భారత రాష్ట్ర సమితి ముఖ్యనేతలు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి,

-మిగతా 2లో



## కాంగ్రెస్ సర్కార్‌లో
# పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వరా?

### ధరణి పోర్టల్ రద్దు పేరుతో భూభారతి వచ్చినా పాస్ బుక్‌లు ఇవ్వరా?

- తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతుల చక్కర్లు
- ఆర్నెల్లుగా పత్తాలేనిపాస్‌బుక్‌ల జారీ
- ప్రతిరోజు పదివేలకుపైగా రిజిస్ట్రేషన్లు
- ముగిసిన పాస్‌బుక్కుల ముద్రణ కాంట్రాక్టు
- లక్షలాది మంది రైతుల ఆందోళన
- చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ
- సీసీఎల్‌ఏ కార్యాలయం చుట్టూ కూడా రైతుల ప్రదక్షణలు




చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త )

దాదాపు ఆరునెలలుగా పట్టాదార్ పాస్‌పుస్తకాలు రాకపోవడంపై తెలంగాణ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్స్ పూర్తి అయిన తర్వత కూడా తమకు యాజమాన్య హక్కు పత్రాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం అది సీసీఎల్‌ఏ బాధ్యతని చేతులెత్తేస్తున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకం ఉంటే రైతుకు ధీమా. భూమి యాజమాన్య హక్కులు ఇందులో వివరంగా ఉంటాయి. భూ యజమానులు వీటిని భద్రంగా దాచుకుంటారు. పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు వీటిని ఉపయోగించుకుంటారు. ఇలాంటి విలువైన పాస్ పుస్తకాలను జారీ చేయడంలో రెవెన్యూ శాఖ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరు నెలలుగా రాష్ట్రంలో పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ పూర్తిగా నిలిపివేశారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేయించుకున్నవారు పాస్‌బుక్ అందలేదంటూ

-మిగతా 2లో



## భాజపాతోనే హైదరాబాద్ అభివృద్ధి

- ఆ మూడు పార్టీలూ ఒక్కటే
- జూబ్లీహిల్స్ ప్రచారంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- ప్రజలకు సేవచేసే వారికే ఓటేయండి

హైదరాబాద్,నీలగిరివార్త

హైదరాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని.. భారత రాష్ట్ర సమితి పదేళ్లు మాటలతో మాయ చేసిందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం... మూడు పార్టీలూ ఒక్కటేనని ఆరోపించారు. వసతుల కొరత, సమస్యలతో భాగ్యనగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. అభివృద్ధి చెందాలంటే భాజపా గెలవాల న్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చి.. అమలు చేయలేదని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో గెలిచిన భారత రాష్ట్ర సమితి తెలంగా ణను మోసం చేసిందన్నారు. బంగారు తెలంగాణ

-మిగతా 2లో

## దివ్యాంగుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం
### రామచందర్‌రావు



హైదరాబాద్: దివ్యాంగుల ఫించన్ రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి కాంగ్రెస్ సర్కారు విస్మరించిం దని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. దివ్యాంగుల సంక్షేమం పట్ల సర్కారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. మంగళవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ దివ్యాంగుల సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో దివ్యాంగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రం దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాల లాంటి ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేస్తోందని, రిజర్వేషన్లు కల్పిస్తూ ఉపాధి అవకాశాల విస్తరణకు కృషి చేస్తోందన్నారు. జూబ్లీహిల్స్‌లో దివ్యాంగులు భాజపాకు మద్దతిచ్చి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. కేంద్ర క్యాబినెట్ రైతులకు మేలు చేసేలా ఎరువులపై పోషకాధారిత రాయితీ ఇస్తూ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమని రామచందర్‌రావు ఒక ప్రకటలో అన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
# పరిపాలనా శైలిలో వినూత్న మార్పు
### రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రులకు సీఎం హెచ్చరిక!

- కొందరు మంత్రులు రేవంత్‌ను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం
- తన సహనం మంచితనం కారణంగా తనను బలహీనుడిగా భావించటం
- మాజీ సీఎం కేసీఆర్ స్టైల్‌లోనే కఠినంగా వ్యవహరించే నిర్ణయం

- చెన్నూరి అన్వేషి
(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పాలనా శైలిలో కీలకమైన మార్పు దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటివరకు ప్రదర్శించిన సహనం మంచితనం కారణంగా కొందరు తనను బలహీనుడిగా భావించి, వెనుకనుండి కుట్రలు చేస్తున్నారని ఆయనకు క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. ఇకపై సాఫ్ట్ పాలిటిక్స్ కాకుండా పొలిటికల్ స్ట్రాటజీ తోనే ముందుకు వెళ్లాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నట్లు సమాచారం.

**కొందరు మంత్రులు రేవంత్‌ను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం**

కాంగ్రెస్‌లో జూనియర్ ఐనప్పటికీ, తన కృషి తోనే ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చిన విషయం రేవంత్‌కు తెలుసు. అయినప్పటికీ, సీనియర్లకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఇప్పుడు అదే ఆయుధంగా మారింది. కొందరు మంత్రులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రేవంత్‌ను

-మిగతా 2లో



## రాకాసి అలలు.. ఊపేసిన గాలులు

**జిల్లాలో ఎక్కడికక్కడ ఒరిగిన చెట్లు, స్తంభాలు**
**పునరావాస శిబిరాల్లోనే 39,983 మంది**
**అంతర్వేదిపాలెంలో తీరాన్ని తాకిన మొంథా తుపాను**

కాకినాడ నగరం, తాళ్లరేవు మండలాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను మంగళవారం కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బింధుమాధవ్, ఎంపీ సానా సతీశ్‌బాబు, ఎమ్మెల్యే వనమాడి కొండబాబుతో కలిసి పరిశీలించారు. ఏటిమొగ, దుమ్ములపేట, పర్లోపేట, ఏఎంజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని బాధితులకు భరోసా ఇచ్చారు. వారికి స్వయంగా ఆహారం వడ్డించారు. అనంతరం తాళ్లరేవు మండలం, గాడిమొగలోని దీరూభాయ్

-మిగతా 2లో



## జనజీవన స్రవంతిలోకి చంద్రన్న, ప్రభాత్

**పార్టీని వీడిన ఇద్దరు మావోయిస్టు అగ్రనేతలు .. డీజీపీ సమక్షంలో లొంగుబాటు**

**హైదరాబాద్:** మావోయిస్టు పార్టీలో లొంగుబాట్ల పరంపర కొనసాగుతోంది. పార్టీ అగ్రనేతలు ఒక్కొక్కరుగా అడవులు వదిలి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. మంగళవారం కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద రావు ఎలియాస్ చంద్రన్న(64), తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్ ఎలియాస్ ప్రభాత్(55) డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. చంద్రన్నకు రూ.25 లక్షలు, ప్రభాత్‌కు రూ.20 లక్షల రివార్డును డీజీపీ అందించారు. చంద్రన్న కేంద్ర కమిటీ తరఫున తెలంగాణ రాష్ట్ర కమిటీకి మార్గనిర్దేశనం చేస్తుండగా.. ప్రభాత్ కోల్‌బెల్ట్ కమిటీకి కార్యదర్శిగా, తెలంగాణ ప్రెస్‌టీం ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరి నేపథ్యం, పార్టీలో కార్యకలాపాల గురించి డీజీపీ మీడియాకు వెల్లడించారు.

**నాలుగున్నర దశాబ్దాలుగా ఉద్యమ బంధం**

చంద్రన్న స్వగ్రామం పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్. 1979లో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ చదువుతుండగా ఆర్‌ఎస్‌యూ ఆర్గనైజర్ దగ్గు రాజలింగుతో పరిచయం ఏర్పడి అందులో చేరారు. ఇంటర్ పూర్తి చేశాక అప్పటి సీపీఐఎంఎల్ కేఎస్ గ్రూప్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి కొరియర్‌గా పనిచేశారు. 1980లో మరో అగ్రనేత మల్లా రాజిరెడ్డి నాయకత్వంలో సాయుధదళంలో చేరారు. అదే ఏడాది జులైలో బీజాపుర్ జిల్లా భూపాలపట్నంలో పోలీసులకు చిక్కి, జగదల్‌పూర్ జైలుకు వెళ్లారు. విడుదలయ్యాక మళ్లీ పీపుల్స్‌వార్ ఆసిఫాబాద్ దళసభ్యుడిగా చేరారు. 1983-87 కాలంలో

-మిగతా 2లో

# కాంగ్రెస్ సర్కార్‌లో పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వరా?

మొదటి పేజీ తరువాయి

తహశీల్దార్ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. తమకు పాస్ పుస్తకాలు ఇంకా రాలేదని, వాటిని ఎప్పుడు పంపిస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. అధికారులు మాత్రం అది తమ బాధ్యత కాదని, హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పోస్టులో వస్తాయని సమాధానం చెప్పి పంపించేస్తున్నారు. ఒక్కో పాస్‌పుస్తకానికి ముక్కు పిండి డబ్బు వసూలు చేస్తున్న రెవెన్యూ శాఖ.. వాటిని పంపించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని రైతులు మండిపడుతున్నారు.

**ఆర్నెల్లుగా పత్తాలేనిపాస్‌బుక్‌ల జారీ ప్రతిరోజు పదివేలకుపైగా రిజిస్ట్రేషన్లు**

రాష్ట్రంలో ఆరు నెలలుగా పట్టాదార్ పాసు పుస్తకాల జారీ నిలిచిపోయింది. అంతకు ముందు కూడా ఏడాది కాలంగా పోస్టులో బట్వాడా చేయడానికి రెండు నుంచి మూడు నెలల సమయం తీసుకునేవారు. పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణ కాంట్రాక్టు ఈ ఏడాది జూలై నెలతో ముగిసింది. గడువుకు ముందు నుంచే ముద్రణ మందగించింది. కొత్తగా కంట్రాక్టు ఎంపిక చేసే వరకు పాత వారితో తాత్కాలిక ఏర్పాట్లు చేయడంలో కూడా నిర్లక్ష్యమే కనిపిస్తున్నది. ప్రతి రోజు తాసిల్దార్ కార్యాలయాల్లోపవేల కొద్దీ భూ లావాదేవీల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. కొన్ని మండలాల్లో తక్కువలో తక్కువ పది రిజిస్ట్రేషన్లు అవుతుంటే మరికొన్ని మండలాల్లో యాభైకి తక్కువ కాకుండా చేస్తున్నారు. రాష్ట్రంలో 574 మండల తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రతిరోజు పదివేలకు పైగా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు ఒక అంచనా! అంటే నెలకు సుమారు మూడు లక్షల వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు వెల్లడవుతున్నది. ఆరు నెలల వ్యవధిలో 18 లక్షల పాస్ పుస్తకాలను బట్వాడా చేయకుండా నిలిపివేశారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే భద్రతా ఫీచర్ల పేరుతో ముద్రణ కోసం కొనుగోలుదారుడి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో క్రయ విక్రయదారులు సంతకాలు చేసిన తరువాత దస్తావేజులను ఆన్‌లైన్‌లో సీసీఎల్ఏ కార్యాలయానికి పంపిస్తారు. అక్కడి నుంచి ముద్రణా సంస్థకు ఆన్‌లైన్‌లో చేరుతాయి.

ఆ వివరాల ప్రకారం పట్టాదార్ పాస్ పుస్తకం ముద్రించి, నేరుగా కొనుగోలుదారుడికి పోస్టు ద్వారా బట్వాడా చేస్తారు. ధరణి అమలులో ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ అయిన తరువాత రెండు వారాల్లో పోస్టు ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకం పంపించేవారు. ఈ మేరకు కొనుగోలుదారుడికి ఎస్ఎంఎస్ కూడా వచ్చేది.

**ధరణి పోర్టల్ రద్దుపేరుతోభూభారతి వచ్చినా పాస్ బుక్‌లు ఇవ్వరా?**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ధరణి పోర్టల్ రద్దు పేరుతో ఏడాదిపాటు కాలయాపన చేసి,రైతులను ఇబ్బంది పెట్టిందనే విమర్శలువస్తున్నాయి. ఇప్పుడుభూ భారతివచ్చిన తరువాత కూడా పాస్ పుస్తకాలు పంపించకుండా సతాయిస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచే ఈ సమస్య మొదలైందని రైతులు, భూమి యజమానులు గగ్గోలు పెడుతున్నారు. పాస్ పుస్తకం లేకపోవడంతో పంట రుణం తీసుకోలేకపోతున్నామని వాపోతున్నారు. ప్రధాన మంత్రి కిసాన్ పథకాలకు దరఖాస్తు చేసుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని పథకాలకు ఇదే ప్రామాణికం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. సీసీఎల్ఏ కార్యాలయానికి వెళ్లి అడిగితే, భూ భారతి పోర్టల్ నుంచి ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ ఉచిత సలహా ఇచ్చి పంపిస్తున్నారు. దీనిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా దగ్గర నుంచి పాస్ పుస్తకాల ముద్రణ కోసం డబ్బులు వసూలు చేసి ఇప్పుడు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోమంటారా? అంటూ మండిపడుతున్నారు.

**సీసీఎల్ఏ కార్యాలయం చుట్టూ కూడా రైతుల ప్రదక్షణలు**

ఇదే సమస్యపై ప్రతినిత్యం పది నుంచి ఇరవై మంది సీసీఎల్ఏ కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారు ప్రభుత్వ ధోరణి చూస్తుంటే పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణకు మంగళం పాడేలా ఉందనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ఉండి, భూమి స్వాధీనంలో ఉన్నప్పటికీ రైతులు సవాలక్ష సమస్యలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే! ఇప్పుడు పాస్‌బుక్ లేకుంటే రైతుల భూములకు రక్షణ లేకుండా పోతుందనడంలో ఏమాత్రం సందేహం లేదని రైతు సంఘాల నాయకులు అంటున్నారు.

# జనజీవన స్రవంతిలోకి చంద్రన్న, ప్రభాత్

మొదటి పేజీ తరువాయి

సిర్పూర్ దళ కమాండర్‌గా పనిచేసి డీవీసీఎంగా పదోన్నతి పొందారు. తర్వాత వివిధ స్థాయిల్లో బాధ్యతలు నిర్వర్తిస్తూ 2008లో కేంద్ర కమిటీలోకి వెళ్లారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఎన్‌టీఎస్‌జడ్‌సీని పునర్వ్యవస్థీకరించి తెలంగాణ రాష్ట్ర కమిటీ(టీసీఎస్)గా మార్చడంతో కేంద్ర కమిటీ నుంచి మార్గదర్శకత్వం వహించారు. 2021లో టీసీఎస్ కార్యదర్శి హరిభూషణ్ మరణించడంతో 2024 డిసెంబరు వరకు ఆ బాధ్యతల్నీ నిర్వర్తించారు. అనంతరం బడే చొక్కారావుకు ఆ బాధ్యతల్ని అప్పగించడంతో కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగారు.

**రాడికల్ యూత్ లీగ్‌తో ఉద్యమబాట**

మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన బండి ప్రకాశ్ 1983లో పీపుల్స్‌వార్ అనుబంధ సంఘం రాడికల్ యూత్ లీగ్(ఆర్‌వైఎల్)లో చేరారు. మరుసటి ఏడాది చంద్రన్న నాయకత్వంలో సిర్పూర్ దళంలో చేరినా ఆరు నెల్లోనే వెనక్కొచ్చారు. అదే ఏడాది అక్టోబరులో సీపీఐ నేత వి.టి.అబ్రహం హత్య కేసులో అరెస్టును తప్పించుకునేందుకు కొత్తగూడెం పారిపోయారు. మరుసటి ఏడాది జనవరి 5న పోలీసులు అరెస్టు చేసి వరంగల్ కేంద్ర కారాగారానికి తరలించారు. 1988 జూన్‌లో ఆదిలాబాద్ సబ్‌జైలుకు తరలించడంతో అక్కడ పీపుల్స్‌వార్ అగ్రనేతలు మహ్మద్ హుస్సేన్, నల్లా ఆదిరెడ్డి, ముంజాల రత్నయ్యగౌడ్‌తో పరిచయం ఏర్పడింది. అంతా కలిసి ఆగస్టులో జైలునుంచి పారిపోయారు. సాగర్ నేతృత్వంలోని మంగి దళంలో పనిచేసినా అతడితో విభేదాలతో దళాన్ని వదిలి హైదరాబాద్ వెళ్లిపోయారు. మల్కాజిగిరిలో సుతారిమేస్త్రీ పనిచేస్తూ.. 1992 జులైలో పోలీసులకు పట్టుబడ్డారు. హత్యకేసులో జీవతఖైదు పడటంతో పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. 2004లో ఆగస్టు 15న సత్ప్రవర్తన కింద విడుదలయ్యారు. ప్రభుత్వంతో శాంతిచర్చలు విఫలమైన అనంతరం మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లారు. 2012లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నియమితులై ఆదిలాబాద్ జిల్లా కమిటీ బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ ఇన్‌ఛార్జిగా, ప్రజావిముక్తి పత్రిక సంపాదకుడిగా పనిచేస్తూ ప్రభాత్ పేరుతో వ్యవహరించారు.

**లొంగిపోతే రక్షణ కల్పిస్తాం: డీజీపీ శివధర్‌రెడ్డి**

తెలంగాణ పోలీసులు అవలంబించిన సమగ్ర వ్యూహం ప్రభావంతో ఈ ఏడాదిలో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు సహా 427 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇది తెలంగాణ పోలీసుల విజయం. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన 64 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. కేంద్ర కమిటీలోని 9 మందిలోనూ ఐదుగురు తెలంగాణకు చెందినవారే ఉన్నారు. వారంతా అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి వస్తే పునరావాసంతోపాటు పూర్తి రక్షణ కల్పిస్తాం.

**మావోయిస్టు సిద్ధాంతాన్ని ఓడించడం ఎవరి తరం కాదు**

మావోయిస్టు సిద్ధాంతాన్ని ఓడించడం ఎవరి తరం కాదని.. అది ప్రజల మధ్యలోనే ఉందని డీజీపీ సమక్షంలో లొంగిపోయిన పార్టీ అగ్రనేత చంద్రన్న పేర్కొన్నారు. లాల్‌సలాం అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. మావోయిస్టు పార్టీలో చీలిక స్పష్టంగా ఉందని, సోనూ వ్యవహరించిన తీరును తాము వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. బస్వరాజ్ మరణానంతరం పార్టీలో ఉన్న అగ్రనేతలు దేవ్‌జీని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారని, తాము ఆయన మార్గాన్నే అనుసరించామని వెల్లడించారు. అనారోగ్య కారణాలతోపాటు ఆపరేషన్ కగార్ తీవ్రతరం కావడంతో సాయుధ పోరాటాన్ని వీడామన్నారు. ఆయుధాలను పార్టీకి అప్పగించే వచ్చామని, తమది లొంగుబాటు కాదని స్పష్టం చేశారు. ప్రజల మధ్య పనిచేసే కేడర్ తమకుందన్నారు. భవిష్యత్తులో వారితో కలిసి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పని చేస్తామని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావుకు పితృ వియోగం

మొదటి పేజీ తరువాయి

నిరంజన్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, పద్మారావు గౌడ్ సహా పార్టీ నేతలు పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎంపీలు రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, భాజపా ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, రాకేశ్‌రెడ్డి, భాజపా నాయకుడు మురళీధర్‌రావు తదితరులు పార్థివదేహం వద్ద పుష్పాంజలి ఘటించారు.

ఫిల్మ్‌నగర్ మహా ప్రస్థానంలో మధ్యాహ్నం తర్వాత అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, పార్టీ నేతలు పాడె మోశారు. హరీశ్‌రావు తండ్రి చితికి నిప్పంటించారు.

సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రుల సంతాపం..సత్యనారాయణ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. హరీశ్‌రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కేంద్ర మంత్రి బండి సంజయ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు సంతాపం తెలిపారు. హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి పట్ల ఏపీ మంత్రి లోకేశ్ ఎక్స్‌లో సంతాపం తెలిపారు.

టి.సత్యనారాయణ మృతిపట్ల వైకాపా అధ్యక్షుడు జగన్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన హరీశ్‌రావును ఫోన్లో పరామర్శించారు.

### సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

# పరిపాలనా శైలిలో వినూత్న మార్పు

మొదటి పేజీ తరువాయి

బ్లాక్‌మెయిల్ చేయాలని చూస్తున్నారట.మా మాట వినకపోతే మీ రహస్యాలు బయటపెడతాం అనే ధోరణి ఆయనపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతోంది.

**మాజీ సీఎం కేసీఆర్ స్టైల్ లోనే కఠినంగా వ్యవహరించే నిర్ణయం**

ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు రేవంత్ రెడ్డి ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్టైల్ లోనే కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. దుర్వినియోగానికి పాల్పడుతున్న మంత్రులు, అధికారులపై పూర్తి సమాచారం సేకరించి, రాజకీయంగా అవసరమైతే ఒకరి తర్వాత ఒకరిని బయటపెట్టే ఆలోచనలో ఉన్నారని విశ్వశనీయ సమాచారం. ఈ నిర్ణయం తెలంగాణ కాంగ్రెస్‌లో పెద్ద శక్తి సమీకరణాలకు దారితీసే టర్నింగ్ పాయింట్ అవుతుంది. రేవంత్ రెడ్డి ఇక సాఫ్ట్ పాలిటిక్స్ కాదు, స్ట్రాటజిక్ పాలిటిక్స్ చేయబోతున్నారు అనే సంకేతాన్ని పార్టీ నేతలకు మరియు ప్రజలకు ఆయన పంపుతున్నారు. ఈ వ్యూహాత్మక మార్పు ఆయన పాలనకు మరింత స్థిరత్వం తీసుకురావచ్చు.

# భాజపాతోనే హైదరాబాద్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

అని చెప్పి తమ కుటుంబాన్ని బంగారం చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించింది ఒవైసీలే: జూబ్లీహిల్స్ నియోజకవర్గం సమస్యలతో సతమతమవుతోందని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా స్ట్రీట్‌లైట్లు వేయడానికి కూడా డబ్బులు లేవని ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, సనత్‌నగర్‌లలా.. జూబ్లీహిల్స్ ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో కబ్జాలు, అక్రమాలు, రౌడీయిజం, నేరాలు విపరీతంగా పెరిగిపోయాయనీ.. ప్రజలపై అక్రమ కేసులు పెట్టి వేధించారని విమర్శించారు. ప్రజలకు ఎవరు సేవ చేస్తారో వారికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఒవైసీలు నిర్ణయించారని, ఆయన గతంలో మజ్లిస్ అభ్యర్థి అని ఓటర్లు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా మూసీ ప్రక్షాళన పేరుతో డబ్బులు దండుకుంటోందని ఆరోపించారు. ఆ పార్టీ తెలంగాణ నిరుద్యోగులను మోసం చేసిందని, యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి, మహిళలకు ఇస్తామన్న రూ.2,500, స్కూటీలు, తులం బంగారం ఏమయ్యాయని ప్రశ్నించారు. మోదీ పాలనలో అవినీతి లేదు..: ప్రధాని మోదీ మహిళల కోసం రుణాలు ఇస్తామని చెప్పినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మోదీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి లేదన్నారు. అయోధ్యలో రామాలయాన్ని నిర్మించారని.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ ప్రశాంతంగా ఉందని వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రూ.700 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. చర్లపల్లి, బేగంపేట్ రైల్వేస్టేషన్లు కూడా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. బస్తీ దవాఖానాలు, మధ్యాహ్న భోజన పథకం, పిల్లల యూనిఫాంలకు కేంద్రమే డబ్బులు ఇస్తోందని తెలిపారు. కీలక నేతలతో విస్తృత ప్రచారం: జూబ్లీహిల్స్‌లో భాజపా రాష్ట్ర కీలక నేతలంతా విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఎర్రగడ్డ డివిజన్‌లో, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శ్రీనగర్‌కాలనీ, ఎల్లారెడ్డిగూడలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, డి.కె.అరుణ, ఆర్.కృష్ణయ్య, రఘునందన్‌రావు, శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ నేత మురళీధర్‌రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

### మైనార్టీ నేతలకు మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపు



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను గెలిపించాలని మైనార్టీ నేతలకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం గోల్కొండ హోటల్‌లో మైనార్టీ నేతలతో ఆయన సమావేశమై ఎన్నికల ప్రచారంపై చర్చించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు. మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మహేశ్‌కుమార్‌గౌడ్ వివరించారు. ఉప ఎన్నికలో పార్టీని గెలిపించి రాష్ట్ర ప్రభుత్వానికి మరింత మద్దతివ్వాలని ఆయన కోరారు. మైనార్టీల సమస్యలను ఈ సందర్భంగా వారు వివరించగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మహేశ్‌కుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఎన్నికల్లో కలిసి పనిచేస్తామని మైనార్టీ నేతలు ఆయనకు తెలిపారు.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

### 80 టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్, నీలగిరివార్త:** తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించే దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగం లోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# సినిమా టికెట్ల ధరలు పెంచాలంటే సినీ కార్మికుల సంక్షేమానికి 20% ఇవ్వాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి .. రామోజీ ఫిల్మ్ సిటీకి హాలీవుడ్‌ను రప్పిద్దాం

**హైదరాబాద్, నీలగిరివార్త:** సినిమా టికెట్‌ల ధరలు పెంచిన సందర్భాల్లో అదనంగా వచ్చిన ఆదాయం నుంచి 20 శాతాన్ని నిర్మాతలు.. సినీ కార్మికుల సంక్షేమ నిధికి ఇవ్వాలని.. అలా ఇస్తామంటేనే ఇకపై రేట్లు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ పోలీస్‌లైన్స్‌లో సినీ కార్మిక సంఘాల ప్రతినిధులు మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని గజమాలతో సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. తెలుగు సినిమా అంతర్జాతీయ స్థాయికి ఎదగటం వెనక నిర్మాతలు, దర్శకులతో పాటు సినీ కార్మికుల కృషి ఎంతో ఉందన్నారు. సినీ పరిశ్రమ కోసం అహర్నిశలు శ్రమించే కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఐటీ, ఫార్మా తరహాలోనే సినీ పరిశ్రమను ఒక రంగంగా గుర్తిస్తున్నామని, భారత్ ఫ్యూచర్ సిటీలో సముచిత ప్రాధాన్యం ఉంటుందన్నారు. సినీ కార్మికులు సహకరిస్తే రామోజీ ఫిల్మ్ సిటీకి హాలీవుడ్‌ను రప్పిద్దామని అన్నారు.

**హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వాల కృషి**

"సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చేలా అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఎంతో కృషి చేశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ వంటి దిగ్గజాలు ఇక్కడ స్టూడియోలు కట్టేలా చర్యలు చేపట్టారు. కార్మికుల కోసం నటుడు ప్రభాకర్‌రెడ్డి మణికొండలోని తన పదెకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రులు అంజయ్య, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిల హయాంలో 67 ఎకరాల భూమి కేటాయించారు. ఈరోజు చిత్రపురి కాలనీ.. అన్నపూర్ణ, రామానాయుడు, పద్మాలయ స్టూడియోలున్నాయంటే.. సినీ పరిశ్రమపై, కార్మికులపై ప్రభుత్వాలకున్న అభిమానమే కారణం. కళామతల్లి ముద్దుబిడ్డలకు మరింత గౌరవం కల్పించేందుకు నంది అవార్డులను అప్పటి ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి. ఇంతక్రితం అధికారంలో ఉన్నవారు పదేళ్ల పాటు పట్టించుకోలేదు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా నేను బాధ్యతలు చేపట్టాక ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరిట పురస్కారాలను ప్రదానం చేయటం ప్రారంభించాం.

**రూ.10 కోట్లతో సంక్షేమ నిధి... కార్పొరేట్ తరహా పాఠశాల**

చిత్ర పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల కోసం రూ.10 కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తున్నాం. కార్మికులందరికీ ఆరోగ్య బీమాతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటాం. పేద కార్మికులు చనిపోతే సంక్షేమ నిధిపై వచ్చే వడ్డీతో బాధిత కుటుంబ సభ్యులకు కొంత ఆర్థికసాయం అందిస్తాం. సినీ కార్మికుల పిల్లలు చదువుకునేందుకు కృష్ణానగర్‌లో మూడునాలుగు ఎకరాల్లో కార్పొరేట్ తరహాలో పాఠశాలను నిర్మిస్తాం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తాం. ఇళ్ల నిర్మాణం, అసోసియేషన్ భవన్‌కు కూడా సహకరిస్తాం. డిసెంబరు 9న మరోసారి సినీ కార్మికులతో సమావేశమై ప్రభుత్వం చేపట్టనున్న చర్యలను వివరిస్తాం" అని సీఎం తెలిపారు.

# రాకాసి అలలు.. ఊపేసిన గాలులు

మొదటి పేజీ తరువాయి

అంబానీ సామాజికభవనంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.

**సహాయక చర్యలపై ఉపముఖ్యమంత్రి ఆరా**

మొంథా తుపాను నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. ఆ మేరకు మంగళవారం జిల్లా అధికారులు, పాడా పీడీలకు దిశానిర్దేశం చేశారు. ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట తీర ప్రాంతాల్లో సహాయక చర్యల పర్యవేక్షణపై ఆరా తీశారు. కాకినాడ జిల్లా ప్రత్యేకాధికారి కృష్ణతేజ, కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్‌తో టెలీ కాన్ఫరెన్స్‌లతో సమీక్షించారు. బాధితులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో 25 పునరావాస శిబిరాల్లో 12 వేలమందికి మధ్యాహ్న భోజనం, 15 వేల మందికి రాత్రి భోజనం, 5 వేల పాల ప్యాకెట్లు, 1.50 లక్షల వాటర్ ప్యాకెట్లు సిద్ధం చేశారు.



# రోజురోజుకు రసవత్తరంగా మారుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక



నవీన్ యాదవ్ కు బిగ్ షాకిచ్చిన కాంగ్రెస్.టికెట్ ఇచ్చినట్టే ఇచ్చి అరెస్ట్‌పోలీసుల పని పోలీసులు చేస్తారని సైలెంట్ అయిపోయిన ప్రభుత్వం ఎన్నికలు దగ్గరికి వచ్చే కొలదీ తారుమారవుతున్న అంచనాలురౌడీ ఫ్యామిలీకి టికెట్ ఇచ్చారని బీఆర్ఎస్,బీజేపీ గొంతెత్తి అరుపులు బీఆర్ఎస్,బీజేపీ నేతల అరుపులు, ఆరోపణలు వాస్తవమయినట్లే






**చెన్నూరి అన్వేషి**
**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రోజురోజుకు రసవత్తరంగా మారుతుంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ ఎక్కువగా ఉంటుందని చాలామంది భావించారు. అంతే కాదు టికెట్లు కూడా ఈ పార్టీల నుంచే తొందరగా కేటాయించారు.

### ఎన్నికలు దగ్గరికి వచ్చే కొలదీ తారుమారవుతున్న అంచనాలు

కానీ ఎన్నికలు దగ్గరికి వచ్చినా కొలది అంచనాలు తారుమారవుతున్నాయి. ఈ రెండు పార్టీల కంటే లంకల దీపక్ రెడ్డికి మంచి ప్రియారిటీ వస్తుందని తెలుస్తోంది. అయితే ఆయన గెలవక పోవచ్చు కానీ ఓట్లను మాత్రం కొల్లగొట్టే అవకాశం ఉంది. ఇదిలా నడుస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి షాక్ తగిలిందని చెప్పవచ్చు. గత కొంతకాలంగా బీఆర్ఎస్,బీజేపీ ఆరోపిస్తున్న విధంగానే నవీన్ యాదవ్ ఫ్యామిలీ రౌడీ ఫ్యామిలీ అని బట్టబయలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అయితే తాజాగా నవీన్ యాదవ్ ఫ్యామిలీ లోని కొంతమందిని అరెస్టు చేశారు తెలంగాణ పోలీసులు.

### రౌడీ ఫ్యామిలీకి టికెట్ ఇచ్చారని



### బీఆర్ఎస్,బీజేపీ గొంతెత్తి అరుపులు

నవీన్ యాదవ్ కు టికెట్ వచ్చిన తర్వాత రౌడీ ఫ్యామిలీకి టికెట్ ఇచ్చారని బీఆర్ఎస్,బీజేపీ గొంతు చించుకొని అరుస్తోంది. వారి అరుపులకు ఆజ్యం పోసేలా తాజాగా తెలంగాణ పోలీసులు నవీన్ యాదవ్ కుటుంబంలోని తండ్రిని,అన్నను అరెస్టు చేశారు. దీనికి కారణం కూడా ఉంది. జూబ్లీహిల్స్ లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఆ ప్రాంతంలో నేరచరిత్ర కలిగిన వ్యక్తులను ముందుగానే అరెస్టు చేస్తారు.అందులో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని దాదాపుగా 150కి పైగా రౌడీ షీటర్ లను అరెస్టు చేశారు.దీనిలో నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్, తన అన్నను పోలీసులు తాజాగా అరెస్టు చేశారు.

### బీఆర్ఎస్,బీజేపీ పార్టీ నేతల

### ఆరోపణలు వాస్తవమయినట్లే

దీంతో బీఆర్ఎస్ పార్టీ వాళ్లు ఆరోపిస్తున్న మాటలు నిజమైపోయాయని చెప్పవచ్చు. అయితే వారి అరెస్టును ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేసినా ఆపలేకపోయింది. ఎందుకంటే వారిపై ఇప్పటికే రౌడీ షీటర్ అనే ముద్ర ఉంది కాబట్టి తప్పకుండా అరెస్టు చేయాల్సిందే! దీంతో ప్రభుత్వం కూడా పోలీసుల పని పోలీసులు చేసుకుంటారని సైలెంట్ అయిపోయింది. ఈ విధంగా వారు అరెస్ట్ అవ్వడంతో సోషల్ మీడియా, మెయిన్ మీడియాలో రౌడీ ఫ్యామిలీకి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందంటూ పెద్ద ఎత్తున కామెంట్లు పెడుతున్నారు. మరి నవీన్ యాదవ్ పై పడ్డ ఎఫెక్ట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతకు కలిసి వస్తుందా? లేదా? అనేది ముందు ముందు తెలుస్తుంది.

# శంభునిపేట్ ప్రభుత్వ హైస్కూల్‌లో కలెక్టర్ సమీక్షా సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాలోని శంభునిపేట్ ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన ఎంఈఓలు స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంల సమీక్షా సమావేశానికి కలెక్టర్ డా. సత్యశారధ హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలను ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఐ పి కార్యక్రమం లో భాగంగా ప్రతిరోజూ సందర్శించి పరిశీలించిన అంశాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలనీ సూచించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, అంకెల పట్ల అవగాహన అంకగణిత నైపుణ్యాలు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి రిమీడియల్ క్లాసులు నిర్వహించాలనీ ఆదేశించారు. అలాగే, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు అయిన ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాల్లా వెబ్‌సైట్లు ద్వారా విద్యార్థులకు డిజిటల్ పాఠాలు అందించడంతో పాటు, ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా ప్రాక్టీస్ చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమాలు, మొక్కల నాటడం కార్యక్రమాలను నిర్వహించి, వాటి వివరాలను ఈకో క్లబ్ - మిషన్ లైఫ్ పోర్టల్ లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రతి పాఠశాలలో లైబ్రరీ పీరియడ్‌ను క్రమం తప్పకుండా నిర్వహించి, విద్యార్థులు పుస్తకాలు చదివే అలవాటు పెంచుకునేలా ప్రోత్సహించాలనీ అన్నారు.ప్రత్యేకంగా విద్యార్థుల కోసం



స్పెషల్ క్లాసులు నిర్వహించి 100 శాతం ఫలితాలు సాధించేందుకు ప్రతి సబ్జెక్ట్ టీచర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.వరంగల్ జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేలా అన్ని విద్యా కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే అన్ని అకడమిక్ అంశాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని కలెక్టర్ డా. సత్యశారధ సూచించారు.ఈ కార్యక్రమం లో డి ఇ ఒ రంగయ్య నాయుడు, ఎ ఎం ఒ సుజన్ తేజ, డి సి ఇ బి సెక్రటరీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ నేరస్తుడుని అరెస్ట్ చేసిన కాజీపేట జి ఆర్ పి పోలీసులు

**22 గ్రాములు 2,50,000 రూపాయలు సీఈఓ స్మార్ట్ ఫోన్ స్వాధీనం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బాధితురాలు 18 .9 .2025 రోజున ఉదయం 10:30 గంటలకు ఫిర్యాదురాలు కోయిల విజయ విజయ్ కుమార్ వయసు: 65 సంవత్సరాలు డోర్నకల్ ఆర్ పి ఎస్ కాజీపేటకు వచ్చి ఫిర్యాదు చేసింది. ఏమనగా తాను సింగరేణి ప్యాసింజర్ కు డోర్నకల్ రైల్వే స్టేషన్ లో ఎక్కి కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్ కు రాగానే ఇద్దరు గుర్తుతెలియని మగ వ్యక్తులు తన మెడలో ఉన్న రెండు వరసల బంగారు పుస్తెలతాడు అందాజా 25 గ్రాములు మెడలో నుండి లాక్కెల్లారని ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు మరియు టవర్ డేటా ఆధారంగా నేరస్తులు నామాల నవీన్ వెంకన్న ,వయస్సు 27 సంవత్సరాలు ,కులం: యాదవ ,కోమటిపల్లి గ్రామం, కెసముద్రం మండలం గా గుర్తించి అతడు కాజీపేట రైల్వే స్టేషన్లో ఉన్నాడని సమాచారంతో జి ఆర్ పి కాజీపేట, ఆర్ పి ఎఫ్ సిబ్బంది పట్టుకొని విచారించగా అతను చేసిన నేరాన్ని ఒప్పుకొని అట్టి బంగారు పుస్తెల తాడును దొంగతనం తర్వాత ముత్తూట్ ఫైనాన్స్, నయీమ్ నగర్ నందు పెట్టి వచ్చిన డబ్బుతో తన స్వ గ్రామంకి వెళ్లి తప్పించుకొని తిరుగుతున్నా డు అని ఈరోజు పుస్తెలతాడును ఎక్కువ ధరకు వేరేచోట కుదువ పెడదామని ఉద్దేశంతో ఈరోజు మళ్లీ విడిపించి మళ్లీ కేసముద్రం వెళదామని కాజీపేట రైల్వే స్టేషన్ కు రాగా అందాజా సాయంత్రం 4 గంటల సమయంలో జి ఆర్ పి పోలీస్ ఆర్పీఎఫ్ పోలీస్ కలిసి పట్టుకొని అతని నుండి అట్టి



బంగారు పుస్తెలతాడు అందాజా 22 గ్రాములు రూపాయలు 2,50,000 లక్షల విలువ మరియు వివో స్మార్ట్ ఫోన్ ని స్వాధీనం చేసుకొని అతి నేరస్థుణ్ణి రిమాండ్కు తరలించడం జరిగినది .
ఈ కేసును చేదించిన ఎస్ఐ ఆర్పీఎఫ్ కాజిపేట్ ఏం. అభినవ్ సిబ్బంది వి. వెంకటయ్య, రాజు, క్రాంతి, హరి ,రాజ్ కుమార్, కోటేష్ ,స్రవంతి ఆర్ పి ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ లను ఐఆర్పి కాజిపేట్ నరేష్ , ఐపీఎఫ్ సి. చటర్జీ , డి ఆర్ ఎస్ పి కృపాకర్ , ఎస్పీ చందన దీప్తి అభినందించినారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు 22అక్టోబర్ (బుధవారం) నుండి తేది: 20 నవంబర్ (గురువారం) వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏడవ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు భజనలతో భక్తులను అలరించారు కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించ బడుతుందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకుడు ఈశ్వర గారి సురేష్ ఏఈఓ జి శ్రావణ్ కుమార్ ఏఈ రామకృష్ణారావు పర్యవేక్షకులు శ్రీకాంతాచార్యులు సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ జూనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్ మరియు ఇతర ఆలయ అర్చకులు వేద పండితులు ఉన్నారు



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భం. 170 మంది రౌడీషీటర్లు

బైండోవర్ లిస్టులో కాంగ్రెస్ అభ్యర్థి తండ్రి, సోదరుడు!
కేంద్ర ఎన్నికల సంఘం సూచనలతో రౌడీషీటర్ల కదలికపై నిఘా!

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా పోలీసులు 170 మంది రౌడీషీటర్లను పోలీసులు బైండోవర్ చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా పోలీసులు 170 మంది రౌడీషీటర్లను పోలీసులు బైండోవర్ చేశారు. బోరబండ ప్రాంతంలో అత్యధికంగా 74 మందిని బైండోవర్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనలతో రౌడీషీటర్ల కదలికపై నిఘా పెట్టినట్లు పోలీసులు తెలిపారు. జూబ్లీహిల్స్ బై పోల్ కు ముందస్తుగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీ షీటర్లకు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. కాగా, పోలీసులు బైండోవర్ చేసినవారిలో జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ తో పాటు సోదరుడు రమేశ్ యాదవ్ కూడా ఉండడం గమనార్హం.




# టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి కలిసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు, నేడు టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి ని హైదరాబాద్ బస్ భవన్ నందు కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బస్సుల కొరత, గ్రామీణ ప్రాంతాలకు తగిన సర్వీసుల లేమి, మరియు రోడ్డు కనెక్టివిటీ సమస్యలను వివరించారు. ఎల్లారెడ్డి ప్రజల తరపున రెప్రెసెంటేషన్ అందించి, ప్రజల అవసరాలను స్పష్టంగా ప్రస్తావించారు.ఎమ్మెల్యే మదన్

### మోహన్ ప్రస్తావించిన ముఖ్య అంశాలు:

- ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మరిన్ని కొత్త బస్సులను కేటాయించాలి.- ఎల్లారెడ్డి పట్టణంలో కొత్త ఆర్టీసీ డిపోను స్థాపించాలి.- గ్రామీణ మార్గాల్లో సర్వీసులను పెంచి, ఫ్రీక్వెన్సీ మెరుగుపరచాలి అని డిమాండ్ చేశారు.ఇటీవల ఎల్లారెడ్డికి 10 నూతన బస్సులు కేటాయించబడినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల రవాణా సౌకర్యాలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే గారు ఎండీ కి వివరించారు.ఎల్లారెడ్డి ప్రజల రవాణా సౌకర్యం, అభివృద్ధి, మరియు ప్రజల అవసరాలు తీర్చడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి డిమాండ్లకు సానుకూలంగా స్పందించిన ఎండి నాగిరెడ్డి గారు ఎల్లారెడ్డి ప్రజల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది.



నీలగిరివార్త
సంపాదకీయం

# ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !

ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్ప లేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజాగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు.గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొం దించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. వెల్లడించేందుకు పోరాటం చేయాలి.

## విజిలెన్స్ వారోత్సవాల గోడ పత్రికావిష్కరణ ప్రతిజ్ఞ చేయించిన ఇంచార్జి కలెక్టర్

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవిసి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంగళవారం 28 అక్టోబర్ రోజున కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ శిఖా గోయల్ ఆదేశాల మేరకు, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా అధికారులు మరియు సిబ్బందితో శ్రీమతి గరిమ అగ్రవాల్ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు మరియు అధికారులు తమ విధి నిర్వహణలో అత్యంత జాగ్రత్తతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నిబద్ధతతో పనిచేస్తూ, అవినీతి మరియు అక్రమాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ విజయ్ శంకర్, ఇన్స్పెక్టర్ ప్రశాంత్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అటవీశాఖ అధికారులు మరియు విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన ఆయన తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఆయన తన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఈయనను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఈయనకు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసులలో చదివాడు. ఈయన్ని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఈయన సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్లి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్లికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు. 1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు.

గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై, సుందరయ్య 1930లో తన 17వ యేట హైస్కూలు రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించాడు. అతనిని నిజామాబాద్, బోర్స్టల్ స్కూలు లో ఉంచారు. ఆ సమయంలో అతనికి కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీ లో చేరాడు. అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 1930 దశకంలో దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్, సోలీ బాట్లివాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్య నిర్వాహక వర్గం సభ్యులుగా ఉండేవారు. సుందరయ్య కూడా వీరితో చేరి, క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యాడు.

ఆదర్శ జీవనం: కేవలం ఆయన పార్లమెంటు సభ్యుడుగా ఉన్నంత కాలం మన దేశ పార్లమెంటు లో సైకిల్ స్టాండు ఉండేది. పార్లమెంటు సమావేశాలకు ఆయన సైకిలు మీదే వెళ్ళేవాడు. ఆయనతో పాటే ఆ స్టాండుకు కాలం చెల్లింది. తాను ఎక్కడికి వెళ్ళినా, తన సామాను తానే మోసుకొనేవాడు.తన బట్టలు తానే ఉతుక్కునేవాడు.ఆయన నిరాడంబర జీవితానికి ఇంతకంటే ఉదాహరణ అక్కర్లేదు.




# గుండె ఆపరేషన్ కోసం రక్తదానం చేసి ఆదుకున్న న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి

**ఓ నెగటివ్ రక్తాన్ని 67 సార్లు దానం చేసిన బేతి మహేందర్ రెడ్డి.రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి. బీజేపీ నేత, రక్తదాత బేతి మహేందర్ రెడ్డి పిలుపు.**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

ప్రమాదకర పరిస్థితిల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" రక్తాన్ని గత 31 ఏళ్లుగా దానం చేస్తున్నానని, ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 67 సార్లు రక్తదానంతో పాటు ప్లేట్ లెట్స్, ప్లాస్మా దానం చేయడం జరిగిందని బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ఆగయ్య (70 ఏళ్లు) అనే వ్యక్తి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ దవాఖానలో తీవ్రమైన గుండె నొప్పితో భాదపడుతూ చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అత్యవసరం కాగా నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేషెంట్ బంధువులు బేతి మహేందర్ రెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదించగా వెంటనే వెళ్లి ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదానం చేయడం ద్వారా నేటివరకు 67 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారమవుతామని, అలాగే రక్తదానం చేయడం ద్వారా మనకు కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్యగా ఉంటామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్బంగా బేతి మహేందర్ రెడ్డి కోరారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని బీజేపీ శ్రేణు లు, న్యాయవాదులు, 40వ డివిజన్ వాస్తవ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.




# రక్తదానం ప్రాణదానం తో సమానం

**రాజన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**

**అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ గార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేసి రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్వచ్ఛందంగా యువత ప్రజలు ఆటో డ్రైవర్లు పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 460 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు .మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి తల సేమి యా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగ పడుతుం ఓదన్నారుఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య సిఐ లు కృష్ణ మొగిలి శ్రీనివాస్ వీరప్రసాద్ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు, మధుకర్ నటేష్ ఆర్ఐ లు మధుకర్ రమేష్ యాదగిరి ఎస్ఐ లు డాక్టర్ సంధ్యారాణి కరీంనగర్ సిరిసిల్ల నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గుడ్లరవి పెండ్యాల కేశవరెడ్డి బుస్స ఆంజనేయులు కరీంనగర్ సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# అర్ధరాత్రి ఘోర ప్రమాదం కారు టాటా ఏసీ ఢీకొన్న ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలు

**సకాలంలో స్పందించిన చందుర్తి, రుద్రంగి ప్రాంతాల అంబులెన్సులు..**

**?రాత్రి 1:10 గంటలకు ప్రమాదం.డ్రైవర్‌తో సహా 15 మంది వేములవాడ ఆసుపత్రికి తరలింపు..**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మాల్యాల కట్టలింగంపేట మధ్య జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి 1:10 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్వర్ణగిరి నుంచి తిరుగు ప్రయాణంలో రుద్రంగికి చెందిన వారి టాటా ఏస్ వాహనం కారు రెండు ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. రుద్రంగి గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు యాత్ర ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో రాత్రిపూట మబ్బులు కమ్మిన వాతావరణంలో మాల్యాల, కట్టలింగంపేట మధ్య టాటా ఏస్, కారు రెండు వాహనాలు ఢీకొట్టుకున్నాయి.ఈ ఢీకొన్న ప్రభావంతో వాహనంలో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో సహా 15 మంది తీవ్రంగా గాయ పడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ?డ్రైవర్ రాజు (30, కాలు విరిగింది) ఇతను కాలు విరగడంతో తీవ్ర గాయాలయ్యాయి. లచ్చినర్సవ్వ (58) ఢీకొన్న ధాటికి ముఖం పగిలి తీవ్ర రక్తస్రావమైంది. ?లక్ష్మి (40), బి. ప్రవీణ్ (27), ఎం. దేవాలక్ష్మి (45), బి. రత్నమ్మ (40), ఇంకా మరో 10 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులందరూ రుద్రంగి గ్రామ నివాసితులుగా గుర్తించారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం జరిగినా, సమాచారం అందిన వెంటనే చందుర్తి, రుద్రంగి ప్రాంతాల నుంచి అంబులెన్సులు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్‌లు తోట నరేందర్ చాణక్య మరియు ఈఎంటీ గణేష్ నాయక్ గాయపడిన వారికి హుటాహుటిన ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాత్రి సమయం కావడం వల్ల సహాయ చర్యలు మరింత జాగ్రత్తగా చేపట్టాల్సి వచ్చింది.



## శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర ఆలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవంలో

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర ఆలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు పూర్ణ కుంభముతో కూన శ్రీశైలం గౌడ్ గారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్తీకమాసంలో ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర ఆలయం వారి ఆధ్వర్యంలో గాజులరామారంలో కోటి దీపోత్సవం చాలా ఘనంగా నిర్వహిస్తారని కొనియాడారు..ఈ దైవ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చి వారి యొక్క భక్తిని చాటుకుంటారన్నారు..ఈ కార్యక్రమంలో నకులేశ్వరి దేవి సిద్దిపేట నిర్వాహకులు నందు పంతులు వారి మిత్రబృందం మరియు యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, కూన రవీందర్ గౌడ్, మురళి గౌడ్, ప్రభు గౌడ్, దుగ్యాల ప్రసాద్, కూన రాఘవేంద్ర గౌడ్, రవి, వాస శ్రీనివాస్ గుప్తా, బిల్లా, భరత్, చిలుక,మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## బారీష్ పూజ(వర్షం పూజ) చేస్తే వరద రూపంలో పెట్టిన డబ్బుకు రెట్టింపు ఆదాయం వస్తుందంటూ కొత్తరకం మోసం

### చేదించిన దుండిగల్ పోలీసు లు... నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా ప్రధాన నిందితుడు పరారీ....

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బారీష్ పూజ(వర్షం పూజ) చేస్తే వరదరూపంలో పెట్టిన డబ్బుకు రెట్టింపు ఆదాయం వస్తుందంటూ బురిడీ కొట్టి ప్రసాదంలో మత్తుమందు ఇచ్చి డబ్బుతోఉడాయిస్తూ ఘరానా మోసానికి పాల్పడునున్న ముఠాసభ్యులను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కు నెట్టిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.దుండిగల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంఏర్పాటుచేసి వివరాలు వెల్లడించిన మేడ్చల్ డిసిపి ఎన్. కొటిరెడ్డి, పోలీస్ తెలిపిన వివరాల ప్రకారంఅమాయకులను నమ్మించి బారీష్ పూజ చేస్తే వర్షంలాపెట్టిన డబ్బుకు రెట్టింపు వస్తుందంటూ కోట్లు కోళ్ల గొట్టేందుకు ఘరానా మోసానికి పాల్పడుతున్న సంఘటనలోనలుగురు నిందితులను అరెస్ట్ చేయగా ప్రధాన నిందితుడుపరారీలో ఉన్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో గండిమైసమ్మ చౌరస్తా మహావీర్ కాంప్లెక్స్లో ఉండే బసవ రాజున్ని నమ్మించి ఈ నెల 18న 3.30 గంటలకు పూజ చేసేందుకు ఒప్పించారన్నారు. పూజలో పెట్టిన డబ్బుకు బారీష్ రూపంలో రెట్టింపు వస్తుందంటూ నమ్మబలకడంతో 25 లక్ష్యలు పూజలో పెట్టినట్లు ఆయన తెలిపారు. పూజ అనంతరం ప్రసాదంలో మత్తు మందు కలిపి ఇవ్వగా తీసుకున్న బాధితులు స్పృహకోల్పోయాక రూ. 25 లక్షలతో నిందితులు ఉడాయించినట్లు తెలిపారు. ఈ నెల 21న బాధితుడు ఫిర్యాదు చేయడంతో మేడ్చల్ ఏసీపీ సిహెచ్ శంకర్ రెడ్డి, మేడ్చల్ సీసీఎస్ ఏసీపీ వై నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో దుండిగల్ సిఐ పి.సతీష్ డిఐ బాల్ రెడ్డి, మేడ్చెల్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ కిరణ్ బృందాన్ని ఏర్పాటు చేసి గండిమైసమ్మ చౌరస్తాలో ఈ నెల 26న అరెస్ట్ చేసినట్లు




తెలిపాడు.నలుగురు నిందితులు నిజామాబాద్ జిల్లాకు చెందిన సోఫా మేకర్గా పనిచేస్తూ బహదూర్పురలో ఉంటున్న మహమ్మద్ ఇఫ్రాన్(44) ను కామారెడ్డి జిల్లాకు చెందిన ఫిల్మ్ ఆర్టీ గా పనిచేస్తున్న గూగోలోత్ రవీందర్ (40) ని, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ సాయి బాబానగర్కు చెందిన కవిరా సాయి బాబా(41)ని, ఖైతాబాద్కు చెందిన ఠాకూర్ మనోహర్ సింగ్ (39) ని అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు అబ్దుల్ కయ్యూమ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుండి రూ.8 లక్షల 50 వేల నగదు ఎయిర్ గన్, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపాడు.

**పలు సెక్షన్ల కింద కేసు నమోదు..**

నిందితులపై క్రైమ్ నంబర్ 1043/2025, అండర్ సెక్షన్ 123,318(3),303(2) 25 25 3(5) 2 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రధాన నిందితులు కయ్యూమ్, మహమ్మద్ ఇఫ్రాన్లు పలు కేసుల్లో నిందితులు ఉన్నారని తెలిపారు.

## నవంబర్ 5న గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సమావేశం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**





గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం నవంబర్ 5వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ లు తెలిపారు. సొసైటీకి సంబంధించిన పలు విషయాలపై సర్వసభ్య సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాల సాధన కోసం 2008 లో ఏర్పడిన ఈ సొసైటీలో దాదాపు 1400 మంది జర్నలిస్టులు సభ్యులై ఉన్నారని, చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం 17 ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని,ఇండ్ల స్థలాలు పొందకుండానే చాలా మంది జర్నలిస్టులు చనిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సొసైటీకి స్థలం ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రికి, మంత్రులకు పలు మార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పును అడ్డం పెట్టుకొని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేస్తుందని వారు ధ్వజమెత్తారు.నవంబర్ 5వ తేదీన జరిగే సొసైటీ జనరల్ బాడీ మీటింగ్ లో భవిష్యత్ కార్యాచరణపై కీలకమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అత్యంత కీలకమ్మైన ఈ సర్వసభ్య సమావేశానికి సొసైటీ సభ్యులందరు తప్పని సరిగా ఉదయం 10 గంటల కల్లా హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్పై దాడి ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు..

### మతోన్మాద శక్తుల దుష్టకర ఖండన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే ఘోర సంఘటనగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్పై జరిగిన దాడిని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య తీవ్రంగా ఖండించారు.సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాది అడ్వకేట్, సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు.హిందూ మతోన్మాదులే వెనుక ఉన్నారు.ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని, సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే వీరు, రాజ్యాంగ విలువలను త్రొక్కేస్తున్నారని. ఇది దేశ ప్రజలకు సిగ్గుపడే విషయమన్నారు. గవాయ్పై దాడి అంటే రాజ్యాంగంపైనే దాడి అని తెలిపారు సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీక. దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని లాలయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రపతి, ప్రధా ని, హోం మంత్రి స్పందించాలిఈ ఘట నపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మం త్రి, హోం మంత్రి తక్షణమే స్పంది ంచా లని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర



అధ్యక్షులు పోతరాజు లాలయ్య డిమాండ్ చేశారు."ఇది దేశ న్యాయవ్యవస్థను అవమానపరిచిన ఘోర ఘటన. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి అని అన్నారు. మతోన్మాద శక్తుల కుట్రకు ప్రజలు అప్రమత్తం కావాలి దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతోంది. చాతుర్వర్ణ వ్యవస్థను బలపరచే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ఇది కొత్త భారత్ కాదు పాత మను రాజ్యం రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాలి అని తెలంగాణ అంబేద్కర్ సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ కార్యక్రమంలో తుకారాం నాయక్, నవనీత్, ఆనంద్, శ్యామ్ , చైతన్య పాల్గొన్నారు.

## చట్ ఘాట్లి పూజా కార్యక్రమం లో పాల్గొన్న జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగ్ బస్తి మగ్దూంనగర్ బీహార్ బస్తి లో సోమవారం సాయంత్రం మంగళవారం ఉదయం యూపీ బీహార్ సోదరులు నిర్వహించే చట్ ఘాట్ పూజా కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ యూపీ బీహార్ సోదరులకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని కోరినారు. అలాగే యూపీ బీహార్ సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపుల్ గౌడ్, సాయిలు యాదవ్, శ్రీధర్, మహంకాళి, సాంబయ్య, భాస్కర్, యూపీ బీహార్ సోదరులు ముఖేష్, రాజ్ కుమార్ సింగ్, గుల్టన్, రితీష్, కుందన్, సుభాష్, హరి బాల్ సింగ్, సత్యనాథ్ యాదవ్, సురేందర్ సింగ్ యాదవ్, జమునాత్ శర్మ, రాజ బలి, శోభన్, పునీత్, తదితరులు పాల్గొన్నారు.

## రక్త ధానం చేసి ప్రాణాలు కాపాడాలి

### - పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్బంగా రక్త ధాన శిబిరం

**తాండూరు,అక్టోబర్ 28 నీలగిరివార్త:**

రక్త ధానం చేసి ప్రాణాలు కాపాడాలని తాండూరు డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి తెలిపారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో రక్త ధాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ రక్త ధానం ప్రాణ ధానంతో సమానం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి ఐ సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఆర్య వైశ్య సంఘము ప్రతినిధి రొంపల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.





రక్త ధానం చేస్తున్న దృశ్యం

## ట్రాఫిక్ జాంను నివారించడానికి ప్రత్యామ్నాయ రోడ్డును వెంటనే ఏర్పాటు చేయాలి

### రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులుకె.యం. ప్రతాప్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్లోని మెయిన్ రోడ్ ( పాత గ్రీన్ హోటల్ భవనం) నుండి ఎల్లమ్మ గుడి, సహారా హోటల్ మీదుగా అంబేద్కర్ నగర్ వైపు వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ జామై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, సుమారు రెండు లక్షల మంది ప్రజలు, రోజు ఇటువైపు నుండి ప్రయాణిస్తుంటారు, ఈ ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులుకె.యం. ప్రతాప్అన్నారు. అంబులెన్స్ కూడా ఇటునుంచి పోలేని పరిస్థితి నెలకొన్నదన్నారు,కావున ఈ ఒక్క రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరొక రోడ్డును ఏర్పాటు చేయాల్సిన ఆవశక్యత ఎంతైనా ఉందని, కావున వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కోరిన,రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుకె.యం.ప్రతాప్ అన్నారు. అలాగే విమానపురి కాలనీలో, సెల్ టవర్ ఏర్పాటను నిలిపివేయాలని కాలనీవాసులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని కోరగాఆయన వెంటనే స్పందించి వారితో కలిసి కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కలిసి పరిస్థితిని వివరించారు.కాలనీవాసులు సెల్ టవర్ వల్ల తమ ఆరోగ్యాలు పాడవుతాయని తెలుపుతున్నారన్నారు, ఇంకనూ సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్న భవనానికి ఫైర్ ఎన్.ఓ.సి. గానిఅక్యూపెన్సీ గాని లేదన్నారు. కావున కాలనీవాసులతో చర్చించకుండా, వారి అంగీకారం తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని ప్రతాప్ గారు కోరారు. ఈ కార్యక్రమంలో విమాన పురి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మోమిన్ పెట్ మండలం ఎన్కతల లోని మైసమ్మ గుడిని తొలగించే ప్రయత్నం... అడ్డుకున్న గ్రామస్థులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



మోమిన్ పెట్ మండలం ఎన్కతల గ్రామం మాదిగల గుట్ట పైన సుమారు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన మైసమ్మ తల్లి గుడి ని అభివృద్ధి పేరుతో తొలగింపు కార్యక్రమానికి నిరసనగా యావత్ హిందూ సమాజం కదిలి వచ్చి అక్కడ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి గుడికి న్యాయం చేయవలసిందిగా తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ కుప్పుల రాజశేఖర్ రెడ్డి అక్కడ ఉన్న హిందూ భక్తుల మనోభావాలను గౌరవించి న్యాయం చేయాలని అప్పటివరకు ఎటువంటి పనులు చేపట్ట రాదని హెచ్చరిం చారు. ఈ విషయంలో అక్కడి ఇండస్ట్రీ కాంట్రాక్టర్లతో మాట్లాడి గుడికి సంబంధించిన విషయాన్ని ఎటువంటి నష్టం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవి, కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, ఆఫీస్ సెక్రటరీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చట్ ఘాట్లి పూజా కార్యక్రమం లో పాల్గొన్న జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగ్ బస్తి మగ్దూంనగర్ బీహార్ బస్తి లో సోమవారం సాయంత్రం మంగళవారం ఉదయం యూపీ బీహార్ సోదరులు నిర్వహించే చట్ ఘాట్ పూజా కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ యూపీ బీహార్ సోదరులకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని కోరినారు. అలాగే యూపీ బీహార్ సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపుల్ గౌడ్, సాయిలు యాదవ్, శ్రీధర్, మహంకాళి, సాంబయ్య, భాస్కర్, యూపీ బీహార్ సోదరులు ముఖేష్, రాజ్ కుమార్ సింగ్, గుల్టన్, రితీష్, కుందన్, సుభాష్, హరి బాల్ సింగ్, సత్యనాథ్ యాదవ్, సురేందర్ సింగ్ యాదవ్, జమునాత్ శర్మ, రాజ బలి, శోభన్, పునీత్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవగాహన సదస్సు పాల్గొన్న

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2025 లో భాగంగా డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శ్రీమతి శిఖగోయల్ ఐపీఎస్ గారి ఆదేశానుసారం హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈరోజు 28-10 -2025 నాడు వికారా బాద్ జిల్లా కలెక్ట్రరేట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమ లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి ఉద్యోగి నిజాయితిగా ఉండాలని, ప్రభుత్వ శాఖ ల ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్సు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. "విజిలెన్సు- అందరి బాధ్యత" అనేది ఉద్యోగులు గుర్తించాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి శాఖ ఉద్యోగి తన పరిధి లో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ,ఎటువంటి ప్రతి ఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. ప్రతి సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలు జరపాలని, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ యొక్క ఉద్దేశాలను ప్రతి



మండలంలో ప్రతి గ్రామంలోని పౌరులకు చేరే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. "ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తో విధి నిర్వహణలో నిజాయితీ తో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు."ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, (లోకల్ బాడీస్) అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ మంగీలాల్ , విజిలెన్స్ అధికారులు రఘు రామ్ , శ్రీనివాస్ రావు ,వెంకట్ రెడ్డి , కలెక్టరేట్ ఏ ఓ పర్వీన బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు పక్కా

## - రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కూమర్

**తాండూరు, అక్టోబర్ 28 నీలగిరివార్త:**

బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు పక్కా అని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కూమర్ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా యూసఫ్ గూడా రెహ్మత్ నగర్ లో ఇంటింటి ప్రచారం లో జిల్లా కన్వీనర్ కర్ణం ప్రహ్లాద రావు తో పాటు మాజీ జిల్లా అధ్యక్షులు అంజనకుమార్ గౌడ్,మాధవరెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రమేశ్ కుమార్,జిల్లా నాయకులు పాండుగౌడ్, కృష్ణ ముదిరాజ్,విజయభాస్కర్ రెడ్డి,భద్రశ్వర్, బొప్పి శ్రీహరి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీజేపీ ని ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, తెలంగాణా లో రాబోయే ప్రభుత్వం బీజేపీ దే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఒకప్పుడు ఆదర్శ కార్పొరేషన్.... ఇప్పుడు చెత్త మాఫియా కార్పొరేషన్.....

## నిజాంపేట కార్పొరేషన్ చెత్త సేకరణ కార్మికులకు అండగా బిజెపి

## చెత్త సేకరణ పైన ఆరోపణలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని చెత్త సేకరణకు సంబంధించిన వాహన దారుల నుండి ఒక్కొక్క ఫ్లాట్ నుండి రెండు రూపాయలు అదనంగా సంబంధిత ఫ్లాట్ ఓనర్ దగ్గర నుండి వసూలు చేసి దానిని కాంట్రాక్టర్ లేదా ఏజెన్సీ వాళ్లకు ఇవ్వాలనే విషయం పైన నిజాంపేట మున్సిపల్ కమిషనర్ పైన వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలోబిజెపి నాయకులు డంప్ యార్డ్ ను సందర్శించి సంబంధించిన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిజాంపేట కమిషనర్ సబీర్ అలీ కి వారికి సంబంధించిన డిమాండ్లను పరిశీలన కొరకు వినతి పత్రం కార్మికులతో కలిసి అందించడంతోపాటుగా వారిపై వచ్చిన ఆరోపణల గురించి వివరణ కోరడం జరిగిందని ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట చెత్త సేకరణ లో నిజాంపేట మున్సిపల్ కమిషనర్ పై వచ్చిన ఆరోపణలో భాగంగా కమిషనర్ని ప్రశ్నించడంతోపాటుగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో చెత్త సేకరణలో ప్రామాణికమైన విధానాన్ని ఎందుకు అవలంబించడం లేదని దొంగచాటుగా ఒక ఏజెన్సీకి అప్పగించి వారి ద్వారా డబ్బులు వసూలు చేయడం ఏంటని ప్రశ్నించడంతోపాటుగా వారు ఏజెన్సీని వెంటనే క్యాన్సల్ చేయాలని చెప్పడంతో నిజాంపేట మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి రెండు రూపాయలను వసూలు చేయకుండా చూడడమే కాకుండా ఏజెన్సీని క్యాన్సిల్ చేయడం కూడా జరుగుతుందని తెలియజేశారు దానితోపాటుగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు 150 చెత్త సేకరణ బండ్లు ఉన్నాయని అందులో దాదాపు 35 బండ్లకు మాత్రమే జియో టాకింగ్ జరిగిందని మిగతా పనులకు జియో టాకింగ్ జరగకపోవడం ద్వారా అవి ఎక్కడ ఉంటున్నాయో తెలియడం లేదని వెంటనే జియో టాకింగ్ తో పాటుగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరించే కార్మికుల సౌకర్యార్థం వారికి ఐడి కార్డులను తో పాటుగా సేఫ్టీ మెజర్మెంట్స్, కేంద్ర ప్రభుత్వం అందించే ఈ శ్రమ కార్డు ద్వారా ఐదు లక్షల ఇన్సూరెన్స్ కూడా



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అందించాలని తెలియజేశారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంయుక్తంగా నూతనంగా ఎవరైనా చెత్త సేకరించే కార్మికుడు నూతన వాహనం కావాలంటే 50% సబ్సిడీతో వాహనాన్ని కూడా ప్రభుత్వం అందిస్తుందని వీటి అన్నిటిని లబ్ధి చేకూర్చే విధంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న కార్మికులు అందర్నీ ముందుగా వారి ప్రొఫైల్స్ ని ఆన్లైన్లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఏరియాను బట్టి సూపర్వైజర్ ల ఆధ్వర్యంలో పర్యవేక్షిం చాలని ఏజెన్సీలను అడ్డుపెట్టుకొని నిజా ంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని కొంత మంది డబ్బులు దండుకుంటున్నారని ఇలా ంటి చెత్త మాఫియాలో ఏ పార్టీ వారున్నా ఉపేక్షించకుండా తగిన చర్యలు చేపట్టాలని చిత్త సేకరించే కార్మికులు కూడా హక్కుల తో పాటుగా వారి బాధ్యతలు గుర్తెరిగి మసులుకోవాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించిన చిత్త సేకరించే కార్మికులకి భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు రెండు రూపాయలకు సంబంధించి ఏజెన్సీకి ఇచ్చేదాన్ని కమిషనర్ ఉప సంహరించుకున్నందుకు కార్మికులందరూ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, నిజం పేట జనరల్ సెక్రెటరీ సచిన్, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన దాదాపు 150 మంది చెత్త సేకరించి కార్మికులు వారి నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ రాజీవ్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం మహా పాదయాత్ర..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో రాజీవ్‌నగర్ ప్రాంతంలో పట్టాభి రామ్‌ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి తరపున దీపక్ రెడ్డి కి మద్దతుగా మహా పాదయాత్ర ఘనంగా నిర్వహించబడింది. ప్రాంతమంతా బీజేపీ కి మద్దతుగా నినాదాలతో మార్మోగి, ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. దీపక్ రెడ్డి నాయకత్వం ను బల పరచి జూబ్లీహిల్స్ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని కార్యకర్తలు తెలిపారు. ఈ మహా పాదయాత్రలోబీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,నల్లూరి పట్టాభిరామ్ బీజేపీ సీనియర్ నాయకులు, కన్నికంటి ప్రభాకర్ రాజకీయ విశ్లేషకులు పాల్గొని కార్యకర్తలకు ఉత్సాహం నింపారు. మియాపూర్ డివిజన్ నాయకులు నరేష్, రమేష్, వెంకట్, సాందీప్, కృష్ణ ప్రసాద్, మాధవి చురుకుగా పా,ల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మియాపూర్ టీమ్ సభ్యులు కూడా భారీగా పాల్గొని, బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి కి బలమైన మద్దతు తెలిపారు. రాజీవ్ టీమ్ సభ్యులు రాజీ, జ్యోతి, అంజలి, దివ్య, రినా పాదయాత్రను సమన్వయం చేసి ప్రజలతో మమేకమయ్యారు. ప్రత్యేకంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రకు ఆకర్షణగా నిలిచారు. వారి ఉత్సాహం, బీజేపీపై ఉన్న విశ్వాసం కార్యకర్తలకు మరింత ప్రేరణనిచ్చింది అని పాదయాత్రలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు పట్టాభిరామ్ కృతజ్ఞతలు తెలిపారు.



# నకిలీ కరెన్సీ కేసులో ఇద్దరికి 10 ఏళ్ల జైలు శిక్ష, ? 20,000 జరిమానా

## - వికారాబాద్ ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పాత నకిలీ కరెన్సీ కేసులో, ఇద్దరు నిందితులకు జిల్లా కోర్టులో నేడు శిక్ష ఖరారైనట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ తెలిపారు. 10.03.2016 సంవత్సరం లో నిందితులు ఏ 1, ఏ 2 లు విజయ బ్యాంకు లో నకిలీ నోట్ లను డిపాజిట్ చేయడానికి వస్తే అప్పటి విజయ బ్యాంకు మేనేజర్ గుర్తించి పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. విచారణ అనంతరం వికారాబాద్ ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి శ్రీ డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఇట్టి కేసులోని నిందితులకు శిక్ష విధించి నట్లు జిల్లా ఎస్పీ తెలిపినారు.

**కేసు శిక్ష వివరాలు:**

కేసు సంఖ్య: సి ఆర్ నెంబర్. 23/2016 (పెద్దేముల్ పోలీస్ స్టేషన్)

సెక్షన్లు: యూఎస్. 489 (బి), 489 (సి) ఐపిసి (నకిలీ కరెన్సీని ఉపయోగించడం/కలిగి ఉండడం).

**శిక్ష పడిన నిందితులు:**

ఏ 1 గోడాల అలవేలు భర్త గణేష్ రెడ్డి ఏ 2 గణేష్ రెడ్డి తండ్రి గౌరు చెన్నారెడ్డి

కోర్టు తీర్పు: నిందితులు ఇద్దరికీ 10 సంవత్సరాల జైలు శిక్ష ప్రతి ఒక్కరికీ ? 10,000/- చొప్పున (మొత్తం ? 20,000/-) జరిమానా విధించబడింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. నకిలీ కరెన్సీ తయారీ చలామణి వంటి నేరాలకు పాల్పడేవారు ఎంతటివారైనా చట్టం దృష్టిలో తప్పించుకోలేరని ఈ తీర్పు రుజువు చేసిందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసు విచారణలో కీలక పాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి, దర్యాప్తు అధికారులు, ప్రస్తుత ఎస్ డి పి ఓ తాండూరు బాలకృష్ణ రెడ్డి, సిపిఐ వై. నగేష్ , కోర్టు సిబ్బందిని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# గౌడ కుల వృత్తిదారులపై కక్ష సాధింపు

## -ఈత వనంలో 45 చెట్లపై మరియు చెట్లకు కట్టిన కల్లులొట్లను ధ్వంసం

## - దాడికి పాల్పడిన వ్యక్తుల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**నీలగిరి వార్త అక్టోబర్ 28**

**వనపర్తి జిల్లా ప్రతినిధి**



పెద్ది గారి రంజిత్ కుమార్వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామంలో గీత కార్మికులు వృత్తి జీవనాధారంగా తమ జీవితాలను కొనసాగిస్తున్న తరుణంలో గ్రామానికి చెందిన కొందరు గౌడ కులస్తులపై పడి ఈత వనంలో చెట్లపై మరియు చెట్లకు కట్టిన కల్లులొట్లను సోమవారం అర్ధరాత్రి తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విధంగా చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకొని గౌడ కుల వృత్తిదారులకు న్యాయం చేయాలని పాత పల్లి గ్రామ గౌడ కులస్తులు సంబంధిత పోలీసు మరియు ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు. ఈ దాడికి పాల్పడిన వారిపై పోలీసు మరియు ఎక్సైజ్ శాఖ చట్టపరంగా చర్యలు తీసుకోనట్లయితే రాష్ట్ర పరిధిలో మరియు జిల్లా, మండల,గ్రామాల పరిధిలలో గీతా కార్మికుల మేకమై మా నిరసనలు తెలుపుటకు వెనకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తగిన శిక్ష విధించాలని పాతపల్లి గ్రామ గౌడ కులస్తులు ప్రాధేయ పడుతున్నారు.



# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.









# కొలన్ హనుమంత్ రెడ్డి ని కలిసిన ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం

## మాజీ ప్రతినిధి కావలి గణేష్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ ప్రతినిధి కావలి గణేష్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ రాజకీయ పరిణామాలపై చర్చ జరిపారు. కార్యక్రమంలో అమరం ముత్యం రెడ్డి , మాజీ ఎం.పి.టి.సి బండారి మహేష్ దొంతి మహేష్ ముదిరాజ్ , ఆకుల మదు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎంపార్టీఆధ్వర్యంలో జిల్లెపల్లి నెహ్రు కుటుంబానికి 100 కేజీల రైస్ అందజేత

**జిల్లేపల్లి నెహ్రు మృతి బాధాకరం**

**సిపిఎం పార్టీనాయకులు గోపిని రామిరెడ్డి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28**

మునగాల: మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు జిల్లపల్లి నెహ్రు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి సిపిఎం పార్టీ నాయకుడు గోపిని రామిరెడ్డి, సహాయంతో వారికుటుంబానికి దిశ దిన కర్మాలకు కింటా బియ్యాన్ని అందజేశారు. ఈసందర్భంగా గోపి రామిరెడ్డి మాట్లాడుతూ, సిపిఎం పార్టీ కొరకు నిరంతరం శ్రమిస్తూ2006లో సిపిఎం పార్టీ పదవ వార్డ్ మెంబర్ గా ఎన్నికై పార్టీని బలోపేతం చేసినటువంటి జిల్లేపల్లి నెహ్రు,కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండలు ఉంటాయని తెలియజేశారు,ఈకార్యక్రమంలో మాతంగి వెంకన్న, మాతంగి విజయ్, కోట వెంకన్న( లడ్డు) కాంగ్రెస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు, పదోవార్డ్ మాజీ వార్డ్ జిల్లేపల్లి బాలకృష్ణ, కోట వెంకన్న, జిల్లపల్లి వెంకటయ్య, కోట ప్రవీణ్, ఆదూరి శివ,నెహ్రూ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మునగాల రాళ్లబావి కాలనీ దగ్గర ఉన్న కాలువను సందర్శించి"

**"జి.పి. సిబ్బందితో పనులు చేయించిన"**

**ఎం.పీ.డీ.వో. కుంటల రమేష్ దీన్ దయాల్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28**

మునగాల:మండలకేంద్రంలో మునగాల గ్రామపంచాయతీలో వచ్చిన ఫిర్యాదుపై స్థానిక ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, ఎం.పీ.ఓ. నరేష్, ఇరిగేషన్ ఏ.ఈ.వినయ్, గ్రామపంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్,సమక్షంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి రాళ్లబావి కాలనీ దగ్గర ఉన్న కాలువని సందర్శించి అక్కడ పారిశుద్ధ్య పనులను చేయించడం జరిగింది, ఈ సందర్భంగా ఎంపీడీవో కె రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ, గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయకూడదని, అలా వేసినట్లయితే విషజ్వరాలు, అంటువ్యాధులువ్యాప్తి చెందుతాయని,వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని,విధి నిర్వహణలో సిబ్బంది, వీధులను శుభ్రంగాఉంచాలని, ఈసందర్భంగా ఆయనకోరారు, ఈకార్యక్రమంలో ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, ఎం.పీ.ఓ. నరేష్,ఇరిగేషన్ ఏ.ఈ. వినయ్, గ్రామపంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎంజాయి పేరుతో గంజాయి వద్దు

**దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి**

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎంజాయి పేరుతో గంజాయి వద్దు అంటూ తెలంగాణ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు జరుగుతున్న బస్సు కళా జాత లో భాగంగా మంగళవారం నాడు దేవరకొండ పట్టణానికి చేరుకోవడం జరిగింది.బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కళా జాత తెలంగాణ ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా నేతృత్వంలో 30 మంది కళాకారులు పాల్గొటున్న ఈ బస్సు కళా జాత వివిధ విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, జూనియర్ కళాశాలను సందర్శించి తమ సాంస్కృతిక కళా రూపాల ద్వారా విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతుంది అని. అదేవిధంగా ఈ బస్సు జాత ఎంపిక చేసిన జిల్లాలలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనుందని. తెలిసి తెలియక కొంత మంది విద్యార్థులు డ్రగ్స్, గంజాయి అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నశనం చేసుకుంటున్న ఈనేపథ్యంలో కళాజాత ద్వారా అవగాహన కల్పిస్తున్న ప్రజానాట్యమండలి బృందం వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి బృందం పల్లె నర్సింహా, కురిమిద్దె శ్రీనివాస్,లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య,సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు ఎండి మైనొద్దీన్, పల్లా రంగారెడ్డి,నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు,ఎన్ వెంకటేశ్వర్రావు, జూలూరి జ్యోతిబస్,నూనె వెంకటేశ్వర్లు, ఏషామోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయల పనితీరు విద్యార్థుల చదువులో కనిపిస్తుంది

**ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**

**విద్యార్థుల ప్రతిభకు ఫిదా**

**విద్యార్థులకు చక్కని విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రశంస.**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

అభివృద్ధికి చదువే కారణం అని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థికి కింది తరగతి నుండే చదవడం, రాయడం రావాలని, అలాగే గణితం, ఇంగ్లీష్ లాంటి సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత తరగతుల్లో ఆయా సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధిస్తారని అంటారు. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలలో తాను వెళ్లినప్పుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించడం, ఉపాధ్యాయులకు ఆ విధంగా బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించడం చేస్తున్నారు .బాగా చదివే పిల్లలను ప్రశంసించడమే కాకుండా, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారు ఇంకా బాగా చదివే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ఆయనకు చదవంటే ప్రాణం. విద్యార్థులు అంటే ఇష్టం.ఆయన జిల్లాకే బాస్ . అయితేనేం విద్యార్థులు కనబడగానే తానొక ఉపాధ్యాయుడిగా మారిపోతాడు. ఆయనే మన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. ఆయన ఎక్కడికి వెళ్లినా తప్పనిసరిగా ఒక పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటిస్తే కానీ తృప్తి చెందడు. చదువే అన్నింటికీ మూలమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రతిరోజు తన పర్యటనలో భాగంగా ఒక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తానే ఒక ఉపాధ్యాయుడిగా మారతారు.ఇందులో భాగంగానే మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, జాజిరెడ్డిగూడెం మండలం, రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. వెంటనే 4,5 తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. వారితో ఇంగ్లీషు చదివించి తెలుగులో అర్థాలను అడిగి తెలుసుకున్నారు. అంతటితో ఆగకుండా గణితంలో సంకలనం, వ్యవకలనం, గుణాంకాలను బోర్డు పై లెక్కలు చేయించి వారితోనే సమాధానాలు రాబట్టారు. ఒక ఉపాధ్యాయుడి మాదిరిగా ప్రతి విద్యార్థి నోట్ బుక్స్ తీసుకొని పరిశీలించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు సరైన సమాధానాలు చెప్పడం, చక్కగా రాయడం, మంచి ప్రతిభను చూపించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ సంతోషంతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులంటే ఇలా ఉండాలి .ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులు చదువులోనే కనిపిస్తుంది. ఎప్పటికీ ఇలాగే బోధించండి. మంచి పేరు తెచ్చుకోండి అని ఉపాధ్యాయులు ధర్మయ్య, నీరజ, సుధారాణి, వెంకన్న లను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తుండడం పట్ల దానివల్ల విద్యార్థులు బాగా చదువుతూ ఉండడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ధర్మయ్య, ఉపాధ్యాయనీలు నీరజ, సుధారాణి, వెంకన్న ఉన్నార





# మెంథా తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగాఉండాలి"

**- తహసిల్దార్ వి సరిత**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28**



మునగాల:మెంథా తుఫాన్ ప్రభావం జిల్లాపై ఉన్నందున రైతులు ఇప్పటికే నూర్పిడి చేసిన ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చుకోని మునగాల తహసిల్దార్ వి సరిత అన్నారు. మంగళవారం ఈసందర్భంగా మాట్లాడుతూ, ప్రజలు మెంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహకులు చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలన్నారు. కల్లాలోని ధాన్యం తడవకుండా రైతులకు టార్ఫాలిన్ లు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం స్వీకరణ, నిల్వలు, తూకం, నాణ్యత పరిశీలన, తేమశాతం వంటి అంశాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ధాన్యం కాంటా అయిన తరువాత సమయానికి చెల్లింపులు జరిగేలా చూడాలని సంబంధిత శాఖ అధికా రులను ఆదేశించారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రైవేట్ ఆస్పత్రులలో పలు వ్యాధులతో చికిత్స పొందిన సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వారికి 18లక్షల రూపాయిలు విలువగల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులు సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆస్పత్రిలలో అప్పులు చేసి,ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉందని ఆయన అన్నారు.పేదలకు ఖరీదైన శస్త్ర చికిత్సలను అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ పరిమితిని పది లక్షలకు పెంచారని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 200లకు పైగా ఎల్ఓసి లను సహాయ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సహాయ నిధులు మంజూరు చేపించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కోతి గోపాల్ రెడ్డి, చింతమల్ల రమేష్, తూముల సురేష్, ధరావత్ వీరన్న నాయక్, నాగుల వాసు,అబ్దుల్ రహీం, అనంతుల యాదగిరి,సిద్ధిక్, రావుల రాంబాబు, సాయి నేత, ఆలేటి మాణిక్యం,లక్ష్మీ మకట్ లాల్, తదితరులు పాల్గొన్నారు.




# సీనియర్ పాత్రికేయులు చిల్లంచర్ల హరికిషన్ ప్రధమవర్ధంతి

**చిల్లంచర్ల హరికిషన్ పత్రికా రంగంలో చేసిన సేవలు మరువలేనివి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28**



మునగాల: మండలకేంద్రంలోని ప్రముఖ సీనియర్ పాత్రికేయులు చిల్లంచర్ల హరికిషన్ ప్రధమవర్ధంతి మంగళవారం, ఘనంగా నిర్వహిం చారు,ఈసందర్భంగావారి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సంద ర్భంగా, పలువు రునాయ కులు మాట్లాడుతూ,హరికిషన్ పత్రిక రంగంలో తన వంతు బాధ్యతగా సమస్యపరిష్కారానికై చేసిన సేవలు మరువలేనివని, కొనియాడారు, ఈ కార్యక్రమంలో మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సుంకర అజయ్ కుమార్, సిపిఐ మం డలకార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి చిన్న రాములు, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలోకి పంపించాలి: సూపర్వైజర్ పరిమి రజిని

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 28**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం బుగ్గ బాయ్ గూడెం అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని పాల్గొని తల్లులకు ప్రీస్కూల్ పిల్లల గురించి అవగాహన కల్పించడం జరిగింది. 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలని అంగన్వాడీ కేంద్రంలో పంపించాలని కేంద్రంలో ఆటపాటల ద్వారా అభినయ గేయాలు, కథలు, ఎల్కేజీ, యూకేజీ పాఠాలు నేర్పిస్తారని పిల్లలని తప్పక పంపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శారద, టీచర్ రజిత, అంగన్వాడి టీచర్ రోజా, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.



# కపాస్ కిసాన్ యాప్ తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి: రైతు సంఘం రాష్ట్ర

**నాయకులు బండ శ్రీశైలం**

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 28:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కాపాస్ కిసాన్ యాప్ తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం ఆయన పాల్గొని మాట్లాడారు.రైతులు కష్టపడి పండించిన పత్తిని అమ్ముకోవాలంటే కాపాస్ కిసాన్ యాప్ లో నమోదు చేయకుంటే పత్తిని కొనుగోలు చేయమని నిబంధన సరియైనది కాదన్నారు. యాప్ పై అవగాహన లేని రైతులు ఎలా నమోదు చేసుకుంటారని ప్రశ్నించారు.యాప్ నమోదు నిబంధనతో సంబంధం లేకుండా వ్యవసాయ అధికారి చే టోకన్ ద్వారా పత్తి కొనుగోలు చేసే విధంగా సీసీఐ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఆకౌంటులో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో ఇప్పటికే పత్తి పంట తెగుళ్ల బారినపడి రైతులు నష్టపోయి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెగుళ్లతో పత్తి రంగు మారిందన్న సాకుతో ప్రవేటు వ్యాపారులు రైతాంగాన్ని దగా చేస్తారని, సిసిఐ అధికారులు రంగు మారిన పత్తికి సైతం కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. నిబంధనలతో రైతులను ఇబ్బందులు పెడితే ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలోతెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్, మోగుదాల వెంకటేశం, సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, లింగయ్య, యాదయ్య, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ డిపో మేనేజర్ కు వినతి

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసియేషన్ దేవరకొండ డిపో ఆధ్వర్యంలో ప్రతి నెల గ్రీవెన్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం డిపో మేనేజర్ పడాల సైదులు కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. కోట్యా నాయక్, ఉపాధ్యక్షులు పి. హరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. లక్ష్మయ్య, కార్యదర్శి కే. దశరథ్, కోశాధికారి డి. యాదయ్య లు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పై విషయాన్ని జిల్లా అధికారులతో సంప్రదిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై అవగాహన ఎంతో అవసరం





## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం కలెక్టరేట్‌లో విజిలెన్స్ ఎన్ఫోర్ట్మెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ మనందరి బాధ్యత అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించడం, అటవీ శాఖ సహకారంతో విజిలెన్స్ అంశంపై విరివిగా మొక్కలు నాటడం, పబ్లిక్ సెక్టార్ , బ్యాంకులలో నైతిక పద్ధతులు, పారదర్శకతను ప్రోత్సహించడం, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విజిలెన్స్ ఉద్యోగులు, విద్యార్థులతో వాకథాన్, ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై విద్యార్థులచే క్విజ్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత, పారదర్శకతను ప్రోత్స హించడంలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను పాల్గొనేలా చేయడం. అవినీతి అవకాశాలను తగ్గించడానికి వ్యవస్థలు, ప్రక్రియలను బలోపేతం చేయడం. అవినీతి రహిత సమాజం కోసం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. దేశ సమగ్రత, చేసే పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సంక్షేమ పథకాలను ప్రజలకందించి వాటి అమలు సక్రమంగా అమలయ్యేలా చూడడం, వాటిపై మరింత దృష్టి సారించాలన్నారు. అయితే ప్రజలకు జవాబు దారీతనంగా ఉన్నప్పుడు చేసే పనికి సార్ధకత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని, అవినీతికి అవకాశం ఇవ్వరాదన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో ఆ వ్యవస్థకే వేరు కుళ్లు సోకిన విధంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. అందుకు అవకాశం ఇవ్వకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిం చాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ఫోర్జిమెంట్ ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన భారీ బైక్ ర్యాలలో పాల్గొన్న అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జరిగిన జన్మదిన వేడుకల్లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. జన్మదిన వేడుకల అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. పాలేరు ప్రజల పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని ఆయన తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కనుమర్లపూడి రమేష్, కొడాలి గోవిందరావు, వంగివేటి నాగేశ్వరరావు, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, శాఖమూరి రమేష్, గుండారపు బ్రహ్మం, రాయపూడి నవీన్,మామిడి సుభద్ర, కట్టే కోల నాగార్జున,ఎడవల్లి నాగరాజు,బోయిన వేణు,నాయకులు పాల్గొన్నారు..



# మహిళలకు రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన ఎంతో అవసరం

## వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్స్ వారు నిర్వహించిన "వాకథాన్" లో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాధి గ్రస్తులకు పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి..నిర్మలా గితాంబ మాట్లాడుతూ "క్యాన్సర్ మహమ్మారిని ముందే గ్రహించగలిగితే, దాని నివారణ సులభతరం అవుతుందని, తద్వారా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని తెలిపారు. సరైన అవగాహన లేక మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని, భయం కన్నా ప్రాణం విలువైనదని తెలిపారు. క్యాన్సర్ చికిత్సలకు నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య సదుపాయాలతో క్యాన్సర్ ను మొదటి దశలోనే ఆపడం సులభతరమని పేర్కొన్నారు. క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండి, సరైన నియమ నిబంధనలు పాటిస్తే క్యాన్సర్ ను ఎదుర్కొనవచ్చును అని తెలిపారు. రెగ్యులర్గా పరీక్షలు చేయించుకోవడం మనకి, మన కుటుంబానికి మనం ఇచ్చే గొప్ప బహుమతిగా పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ వాధికార సంస్థ కార్యదర్శి ఎం. సాయి కుమార్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస.సుధీర్, రెనోవ బన్ను క్యాన్సర్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శివకుమార్, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ తరుణ్ రెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుగు రోడ్డు నుండి హనుమకొండ చౌరస్తా వరకు ర్యాలీగా వాకతాన్ నిర్వహించడం జరిగింది.

# వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ తనిఖీలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జాగిలాల సహాయంతో అనుమానిత వ్యక్తులు,వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ సతీశ్ సూచించారు. ఈ తనిఖీ ల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా పరకాల మహిళా డైరీ ఏర్పాటు

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సొసైటీ (డైరీ)సభ్యుల సమావేశాన్ని పరకాల శాసన సభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థి కంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారు. పరకాల మహిళా డైరీ గురించి పూర్తిగా అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభిస్తామని అన్నారు. చట్ట ప్రకారం, ప్రభుత్వానిబంధనల ప్రకారం డైరీ ని ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ నిధులు రావాలంటే మన సభ్యత్వం వాటాదనం మూలధనం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మన సొసైటీకి దామర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. మెజార్టీ కుటుంబాలను మన డైరీ సొసైటీలో చేర్పించుకోవాలని,



మొదట పరకాల, నడి కూడా మండల కేంద్రాలలో పాలసేకరణ జరుగుతుందని, సొసైటీ మెంబర్లకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. గేదెల పెంపకం, పాల సేకరణ, దాన, పశుగ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కావున అందరూ డైరీ సొసైటీలో భాగస్వాములై, సొసైటీ పరిధిలో ఎక్కువ మహిళలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు, డిసిఒ అధికారులు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ లలో చెత్త వేస్తే జరిమానాలు విధించండి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

## పాపయ్య పేట చమాన్, ఎల్లం బజార్, పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో క్షేత్ర స్థాయి లో పర్యటన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డ్రైన్ లలో చెత్త వేస్తే జరిమానాలు విధించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శానిటేషన్ పర్యటన లో భాగం గా 24 వ డివిజన్ పరిధి పాపయ్య పేట చమాన్ ఎల్లం బజార్ తో పాటు పోతన నగర్ లోగల ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్థనిర్వహణకు అధికారులకు తగుసూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ 24 వ డివిజన్ పాపయ్య పేట చమాన్ ప్రాంతంలో పర్యటించి స్వచ్ఛ ఆటో లకు రూట్ ఆప్టిమైజేషన్ లో భాగం గా అప్ ద్వారా ఒక మార్గాన్ని నిర్దేశించిన తరుణం లో ఆ రూట్ లో ఆయా గృహాలకు స్వచ్ఛ ఆటో వెళుతుందా లేదా ధ్రువీకరణ కోసం కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆయా గృహాలకు వెళ్లి స్వచ్ఛ ఆటో వస్తుందా అని కమిషనర్ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది స్థానికులు డ్రైన్ లో చెత్త వేయడాన్ని గమనించి అలాంటి వారికి అవగాహన కలిగించాలని వారి ధోరణి లో మార్పు రాకుంటే జరిమానాలు విధించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఎల్లంబజార్ ప్రాంతం లో తోపుడు బండి పై టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న తరుణం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ లను వారి వద్ద ఉన్నాయని గమనించి వాటి అనర్థాలను వివరించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించి నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధిస్తారని హెచ్చరించారు. అనంతరం పోతన నగర్ లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో పర్యటించి నిర్వహణ తీరును. కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఏ ఈ హబీబ్ ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం

## అధికారులు అలెర్ట్ గా ఉండాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

## రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి గార్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికారులు ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులతో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం కారణంగా ఖరీఫ్ సీజన్ లో తుఫాన్ ప్రభావాన్ని బట్టి రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవదని, ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవకుండా తర్పాలిన్ తో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధుల్లో పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో టాం టాం వేయించాలని, అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రైతులకు ముఖ్య సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని రైతుల పంట విస్తీర్ణం, ఆ విస్తీర్ణంలో ఏ పంటలు,ఏ మేరకు వేశారో కూడా మండల్ అగ్రికల్చర్ అధికారుల నివేదికలు తయారు చేయాలన్నారు. తద్వారా వాటి ఆధారంగా పిపిసి సెంటర్లకి వరి ధాన్యం, జొన్న,మొక్కజొన్న,కాటన్ ఏ మేరకు , ఏ ఏ పిపి సి సెంటర్లకు రావచ్చు అనేది ముందస్తు ప్రణాళికలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నివేదికలు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు రైతులకు వరి కోతల చేపట్టుటల్లో మెలకువలు తెలియజేయాలని, అదేవిధంగా పిపిసి సెంటర్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. పిపిసి సెంటర్ల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ఏ పి పి సెంటర్లకు ఎక్కువ మొత్తం ధాన్యం కొనుగోలు కు ఏ ఏ మండలాల నుండి రావచ్చు, ముందస్తు వరి కోతలు వచ్చే మండలాలకు గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కువ ధాన్యం వచ్చే పి పి సి సెంటర్లను గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలన్నారు. పిపిసి సెంటర్లు రోడ్లకు ఇరువైపులా ఉండకూడదని రైతులకు రవాణా సౌకర్యం ఉండే ప్రాంతాలలో పి పి సి సెంటర్లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని




జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా తో ప్రణాళికల కు అనుకూలంగా పిపిసి సెంట ర్లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం పిపి సెంటర్లు 257 కాగా ఐకెపి సెంటర్లు 105 పిఎసిఎస్ 142 ఏపీ సీఎల్ 9, మెప్మా ఒకటి గా ఉన్నాయని ఈ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన తోపాటు ప్యాడి క్లీనర్స్, బాడీ మాయిచ్చర్ మిషన్స్ , టార్పాలిన్స్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, పిపి సెంటర్లలో ముందస్తు వైద్య సౌకర్యాల నిమిత్తం ఆశ వర్కర్ తో పాటు ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. డి సి ఎస్ ఓ కార్యాలయంలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ 7995050785 ద్వారా రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అలర్ట్ గా ఉందని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి సంఘటన జరగకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఆర్టీసీ స్కూల్ పిల్లల విషయంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియపరుస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మండలాల తహసిల్దార్ల, మండల అగ్రికల్చర్ అధికారుల, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రైతులకు ఎలాంటి పంట నష్టం,ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ, డి ఎం మార్కెడ్ రంజిత్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి,డియం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ముదిగొండ పోలీసుల చాకచక్యం

## - తప్పిపోయిన బాలికను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు.

**ముదిగొండ, అక్టోబర్ 28 (నీలగిరి వార్త):**

ముదిగొండ పోలీసులు చురుకుగా స్పందించి ఇంటి నుండి అదృశ్యమైన బాలికను 24 గంటల్లోనే గుర్తించి కుటుంబానికి అప్పగించారు. సోమవారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో మేనత్త ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీఐ ఓ. మురళి వెంటనే రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సిబ్బంది పలు ప్రాంతాల్లో గాలింపు జరిపి, సోమవారం రాత్రి 12.30 గంటల సమయంలో కోదాడ బస్టాండ్ వద్ద బాలికను గుర్తించారు. ఎస్సై హరిత సిబ్బందితో కలిసి బాలికను సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబానికి అప్పగించారు.పోలీసుల వేగవంతమైన చర్యతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కేసు నమోదై 24 గంటలు పూర్తికాకముందే బాలికను కనుగొన్న ముదిగొండ పోలీసుల పనితీరును ప్రజలు ప్రశంసించారు. పిల్లల కదలికలపై తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని సీఐ మురళి సూచించారు.



# పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

## నగర మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పన్ను వసూళ్లలో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు.బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మంగళవారం నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించి పన్ను వసూళ్ల పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని పెండింగ్ పన్నులను సమయానుకూలంగా వసూలు చేయడం ద్వారా బల్దియా ఆర్థిక స్థితి బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి వార్డు పరిధిలో పన్ను చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించి, 100 శాతం వసూళ్లను సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ఆస్తి పన్నుతో పాటు నీటి , ఇతర పన్నులను సేకరించాలని, అందుకు ఆర్ ఓ లు, ఆర్ ఐ లు నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. నవంబర్ చివరి నాటికి కనీసం 45 శాతం పన్నులు వసూలు చేయాలని అన్నారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ పన్ను వసూళ్లలో పారదర్శకత, వేగం మరియు సమర్థతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పన్నుల లక్ష్య సాధనలో వెనుకంజలో ఉన్న సిబ్బందిపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఆర్ ఓ లు శేహజాది బేగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ , కమిషనర్ హరీష్ తో సమావేశం అయిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ చేనేత భవన్ లోని దేవా దాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాల యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధి పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్ మరియు దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్, ఇతర అధికారులతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతి ప్రాచీనమైన, ప్రముఖ్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికా రులను కోరారు స్టేషన్ ఘనపూర్ నియోజ కవర్గ పరిధిలోని చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి 5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచిం చారు. ఆలయ ఆవరణలో ఉన్న ఆక్రమ ణలు తొలగించేందుకు చర్యలు తీసుకో వాలని అన్నారు. ఆలయ అర్చకుల నియా మకానికి సంబందించిన ఫైల్ పెండింగ్ లో ఉందని వెంటనే అర్చకుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఆలయ సందర్శనకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవస రమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే మరో ప్రాచీన ఆలయం అయిన జీడికల్ రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సైతం 5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. వచ్చే నెల 4నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని వెల్లడిం చారు. నవాబ్ పేట కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన 1.03 కోట్ల పనుల ప్రతిపాదనల ఫైల్ పరిపాలన అనుమతి కోసం పెండింగ్ లో ఉందని వెంటనే 1.03 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు ఇవ్వాలని కోరారు. ఆలయ ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు కోతుల బెడద అధికంగా ఉన్నం దున సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఏర్పా టుకు తిరుమలనాథ స్వామి ఆలయానికి సంబందించిన 1.09 ఎకరాల దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం కాకుండా మున్సిపాలిటీకి లీజుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీకి లీజు ఇవ్వడం ద్వారా ఆలయ భూమిని రక్షించ డంతో పాటు ప్రజలకు ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడికల్ – రామచంద్ర స్వామి ఆలయం, చిల్పూర్ – బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ – తిరుమలనాథ స్వామి ఆలయం, నవాబ్ పేట – కోదండ రామ స్వామి ఆలయం, చిన్నపెండ్యాల – లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, జఫర్ గడ్ – లక్ష్మి నరసింహ స్వామి ఆల యాలకు చెందిన భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవా దాయ శాఖ భూములు అన్యాక్రాంతం, అక్రమణలకు గురి కాకుండా సర్వే చేసి హద్దులు నాటడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఇతర దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో

## సమీక్ష సమావేశం నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతల గద్దె వద్ద అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు అంతకముందు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు.అమ్మవార్లని గద్దెల మీదికి తీసుకవచ్చే సందర్భములో జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.త్రాగునీరు, క్లోరినేషన్ చేయుట,108 వాహనం అదుబాటులో ఉంచుట, 27x7 వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు.భక్తుల వాహనాలు పార్కింగ్ చేయుటకు స్థలం, చలవ పందిళ్ళ,క్యూలైన్స్, భోజన సౌకర్యం,మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయటం తదితర అంశాలపై చర్చించారు.చేతి పంపులు బోర్వెల్స్ రిపేర్, తాత్కాలిక మరుగుదొడ్ల



ఏర్పాటు, రోడ్ల పక్కన చెట్లను తొలిగించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడందేవాలయ జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటంనిరంతర విధ్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ పి నారాయణ, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సునీత,ఈవో నాగేశ్వరరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నగరం లోని జేపీఎన్ రోడ్డు గల సాయి ప్లైవుడ్ హార్డ్వేర్ షాపులో 12 లక్షల నగదు చోరీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జె పి ఎన్ రోడ్ లోని సాయి ప్లైవుడ్ హార్డ్వేర్ షాప్ యజమాని పసుపు నూతి శ్రీనివాస్ నిన్నటి రోజు రాత్రి అందాద సోమవారం రాత్రి 10 గంటలకు షాప్ క్లోజ్ చేసుకుని వెళ్లి తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు షాపు ఓపెన్ చేయడానికి వచ్చేసరికి అప్పటికే షాపు లో ఎవరో గుర్తు తెలియని దొంగలు చొరబడి అందులో వ్యాపారానికి సంబంధించిన 12 లక్షల రూపాయలు ఉండగా వాటిని దొంగిలించుకుని వెళ్ళినారని షాపు యజమాని వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి నేర స్థలమును వరంగల్ ఏఎస్పి శుభం నగరాలే ఇంతజార్గంజ్ పోలీసులు పరీక్షించి విచారణ చేపట్టడం జరిగింది.



# గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఈ.వి. శ్రీనివాస్ రావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ ని మంగళవారం రాజ్ భవన్‌లో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, సామాజిక కార్యకర్త సురేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా గవర్నర్ గారికి, ఆయన మాతృమూర్తితో ఉన్న అరుదైన ఛాయాచిత్రాన్ని బహుకరించారు.



# నవరత్నాలు మాత్రా చందస్సు

**రచన: కట్టెకోల చిన నరసయ్య**

**చరవాణి: 9951260316**



ఉరుమైతే ఉరిమింది
మెరుపైతే మెరిసింది
మేలుకొన్న మేఘమాల
వర్షించీ హర్షించెను కట్టెకోల

ప్రకృతిలో ఆకృతిలో
అందమైన అవనిలోన
కొమ్మమీద కోయిలమ్మ
వసంతమే తనదన్నది కట్టెకోల

వర్షంలో హర్షంతో
నెమలి వదిలె నెమలీకలు
పురివిప్పెను పులకించెను
ఆటలాడి నాట్యమాడె కట్టెకోల

ఆదమరచి ఆవులించి
పడిపోయిన పండుటాకు
ఎండిపోయి ఎగిరిపోయె
అదిరిపోయి నలిగిపోయె కట్టెకోల

వెన్నెలలో వెలుగులలో
జాబిలమ్మ వాకిటిలో
బాల్యమంత ఆటలాడి
ఎదిగిపోయి ఎగిరిపోయె కట్టెకోల

# జాతీయ బృంద గీతాల పోటీలో

## రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి గ్రహీతలకు అభినందన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఇటీవల హైద్రాబాద్ లో నిర్వహించిన భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర స్థాయి' జతీయ బృంద గీతాల పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించిన వరంగల్ లోని నాగార్జున ప్రైమ్ స్కూల్ విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో మంగళ వారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని విద్యారులందరూ హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బివిపి ఓరుగల్లు శాఖ డా సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చినట్లు పేర్కొన్నా రు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు, తమకు నచ్చిన రంగంలో రాణించడానికి కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె. సత్యనారాయణ, కోశాధికారి బి. వెంకట్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ఎ. వెంకటేశ్వర్లు శ్రీనివాస్ రెడ్డి కోచ్ కుంట రాజ తదితరులు పాల్గొని ప్రసంగించారు. రీజినల్ ఫోక్ రూరల్ విభాగం లో, ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులందరికి ఝులందరినీ శాలువా కప్పి, మెమెంటోతో సత్కరించారు.



# పైనంపల్లి గ్రామంలో యడవల్లి సైదులు అధ్వర్యంలో ఘనంగా మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు..

## జోరు వర్షంలో బైక్ ర్యాలీ నిర్వహించిన యువజన కాంగ్రెస్ శ్రేణులు..

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పైనంపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.. ముందుగా యువజన కాంగ్రెస్ శ్రేణులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు..అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి అభిమానులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# అండమాన్ ఎక్స్‌ప్రెస్ లో కొండచిలువ

## ప్రయాణికుల ఆందోళన- సకాలం లో స్పందించిన ఆర్ పి ఎఫ్ సిబ్బంది.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం సాయంత్రం సుమారు 20:20 గంటలకు రైలు నం.16032 ఆండమాన్ ఎక్స్‌ప్రెస్‌లో విధి నిర్వహణలో ఉన్న టి టి ఈ వెంకటేశ్వరలు కోచ్ నం. %వా%–2 లో ఒక పాము కదులుతున్నట్లు గమనించినట్లు తదుపరి వచ్చే ప్లాట్ఫామ్ సిబ్బందికి తెలియజేశారు. పాము వల్ల ప్రయాణికులకు ఎటువంటి హాని జరగలేదు. టి టి ఈ తదుపరి ఆగే స్టేషన్ ఖమ్మం వరకు పామును జాగ్రత్తగా గమనిస్తూ ప్రయాణికులకు ఈ హాని జరగకుండా చూశారు. ఈ సమాచారం అందిన వెంటనే ఖమ్మం ఆర్పీఎఫ్ సిఐ బుర్ర సురేష్ గౌడ్ స్నేక్ క్యాచర్ మస్తాన్ ను స్టేషన్ కు పిలిపించారు. పామును పట్టుకోవడానికి ప్లాట్ ఫాం మీద సిద్ధంగా ఉన్నారు. మీద . ఖమ్మం పోస్టు డ్యూటీలో ఉన్న ఆర్ పి ఎఫ్ ఏ ఎస్ ఐ షేక్ మొడిన్సా , తోపాటు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్–803 చి.హెచ్. మధన్ మోహన్ తో కలిసి రాత్రి 20:38 గంటలకు రైలు ప్లాట్‌ఫారం నం. 01 పై చేరుకుంది. వెంటనే %వా% 2 భోగి లో ఉన్న పామును స్నేక్ క్యాచర్ మస్తాను పామును పట్టుకున్నారు. దీంతో రైల్లో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకొని రైల్వే సిబ్బందికి పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అక్కడ నుండి అండమాన్ ఎక్ప్రెస్ రైలును ముందుకు వదిలారు. చాకచక్యంగా పామును పట్టుకున్న స్నేక్ చార్జర్ మస్తాన్ ను ఆర్పీఎఫ్ సిఐ బుర్ర సురేష్ గౌడ్ సత్కరించారు.



# నేతకాని కులస్తులకుస్మశానవాటికకోసం ప్రభుత్వభూమి కేటాయించండి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ జిల్లా కేంద్రం కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామం లోగల ఎస్సి నేతకాని కుల ప్రజలకు స్మశాన వాటిక కొరకు ప్రభుత్వము ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి పట్టా మంజూరు చేయాలని మల్కాపూర్ నేతకాని కుల ప్రజల పిలుపుమేరకు తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం మారుతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి మెమోరండము ఇవ్వటం జరిగింది. కొత్తపెల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ఎస్సీ నేతకాని కులం ప్రజలు 100 కుటుంబాల వరకు నివసిస్తున్నారు.తాత ముత్తాతల కాలము నుండి మేము ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నాము.మల్కాపూర్ గ్రామములో పుట్టుతున్నాము ం చనిపోతున్నాము. ఎస్సీ నేతకాని కుల ప్రజలు ఎవరైనా చనిపోతే దహన కార్యక్రమాలు (శవ కార్యక్రమాలు) నిర్వహించుకోవడానికి ప్రభుత్వము ఇప్పటివరకు స్మశానంగా వాటికకు స్థలం మాత్రము మంజూరు చేయలేదు. ప్రభుత్వం వెంటనే నేతకాని కులస్తులకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ కి మెమోరండము సమర్పించే కార్యక్రమంలో నేతకాని మల్కాపూర్ గ్రామ అధ్యక్షులు లక్ష్మీరాజము, బండారి శంకరయ్య, జాడి కొమురయ్య ,జి మహేష్, జాడి ఎల్లయ్య, జాడి నాగరాజు, జాడి రాజు, బండారి కొమురయ్య, తాళ్లపల్లి శోభ, గొల్లపల్లి ఆంజనేయులు, బండారి శంకరయ్య, దుర్గం కొమురయ్య, జాడి అనిల్ .మారుతి, బండారి అంజనేయులు, గోలే రాజు, తదితరులు పాల్గొన్నారు.




# జిఎం రాధాకృష్ణ ఆకస్మిక సందర్శన..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా లోని సింగరేణి డిస్పెన్సరీని ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ సందర్శించారు. సింగరేణి ఉద్యోగులకు ఎల్లవేళలా మంచి వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రతతో పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఐ.ఈ.డి కిరణ్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# తీగల గుట్టపల్లిలో ఘనంగా ఛత్ పూజ పండగ...

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ పట్టణం తీగలగుట్టపల్లి 2వ డివిజన్ లో ఉత్తరప్రదేశ్ సోదర సోదరీమణులు ఛత్ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తీగలగుట్టపల్లి ఫోటో డివిజన్లోని బతుకమ్మ కుంట వద్ద ఈ పూజ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పాల్గొని , అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# రేణుకా మత ది జమదగ్నిముని ఘనంగా కళ్యాణం:

**హాజరైన పలువురు నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి.**

**పలువురు గౌడ సంఘం నాయకులు.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి పట్టణంలో రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఐదవ రోజు భాగంగా జమదగ్నిముని రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి గౌడ సంఘం నాయకులు జంటలు జంటలుగా వచ్చి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ప్రతినిధి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ సాయిరాం గౌడ్ కిరణ్ గౌడ్ ప్రతాప్ గౌడ్ బాలకిషన్ గౌడ్ శ్యామ్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, క్రికెట్ స్టేడియం నిర్మాణం పై

**స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ , వీసి ఎండి స్పోర్ట్స్ అథారిటీ సోని బాలదేవి తో సమావేశం.హాజరై న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హన్మకొండ జిల్లాలో తాత్కాలిక ప్రాతిపదికన జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు జాతీయ రహదారి 163కి అనుకోని హన్మకొండ జిల్లా ఉనికిచర్ల గ్రామం వద్ద అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణం పై యూత్ అడ్వాన్స్మెంట్, టూరిజం కల్చర్ అండ్ స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ మరియు వీసి ఎండి స్పోర్ట్స్ అథారిటీ సోని బాలదేవితో హైదరాబాద్ లోని సచివాలయం లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ హన్మకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలిక ప్రాతిపదికన స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు కు అవసరమైన అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. క్రీడాకారులకు ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానాలు, ట్రాక్స్, హాస్టల్ వసతికి అవసరమైన మారమ్మత్తులు కూడా పూర్తి చేసినట్లు వెల్లడించారు. కావున ఏ మాత్రం ఆలస్యం చేయకుండా స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించేందుకు ప్రభుత్వ పరమైన అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే జాతీయ రహదారి 163కి అనుకోని హన్మకొండ జిల్లా ఉనికిచర్ల గ్రామం వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలం అందుబాటులో ఉందని తెలిపారు. హన్మకొండ జిల్లాలో క్రికెట్ స్టేడియం నిర్మాణం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. క్రికెట్ స్టేడియం నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన జెయేష్ రంజన్ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలిక ప్రాతిపదికన స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు 14 నవంబర్ 2025 లోపు ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. క్రికెట్ స్టేడియం నిర్మాణానికి హన్మకొండ జిల్లా కలెక్టర్ ను ఫీజుబులిటీ రిపోర్ట్ మరియు స్థల సేకరణ పై నివేదికను అందించాలని ఆదేశించినట్లు ఆ నివేదికలు రాగానే క్రికెట్ స్టేడియం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# తెలంగాణ జాగృతి జనం బాట విజయవంతం చేయాలి

**మీడియా సమావేశంలో జాగృతి నాయకులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, అధ్యక్షతన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో జాగృతి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మారేపల్లి మాధవి మాట్లాడుతూ చారిత్రక నేపథ్యము గలిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాలో నవంబర్ 8 ,9 తేదీలలో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పవిత్ర పుణ్యస్థలాలు కిలా వరంగల్ కోట ,వేయి స్తంభాల గుడి ,భద్రకాళి దేవాలయం ను జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత సందర్శిస్తారని తెలియజేశారు. ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, మాట్లాడుతూ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోని మేధావులు , ప్రొఫెసర్లు, న్యాయవాదులను , డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు ,కుల ప్రజా సంఘాల నేతలను కలిసి జాగృతి జన బాట కార్యక్రమంలో మమేకం కావాలని కోరారు.సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏ దిశగా సాగాలని మేధావులు కోరు కుంటున్నారు,అనే అంశాల తో పాటు సామాజిక తెలంగాణ సాధన దిశగా కవి తక్క తో చర్చ ఉండబోతుంది. పేర్కొన్నారు.జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు.బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.జాగృతి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడు తూఎ




క్కడైతే పౌర సమాజం అన్యాయానికి అంచివేతకు గురి అయితే అక్కడ కమ్యూనిస్టులు పుట్టుకొస్తారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదురుకొనేందుకే తెలంగాణ జాగృతి ఆవిర్భవించిందని పేర్కొన్నారు .హనుమకొండ వరంగల్ జిల్లాలో నవంబర్ 8 9 తేదీలలో జరిగే జాగృతి జనం బాటలో సబ్బండ వర్గాలు మమేకం కావాలని కోరారు.జాగృతి జనం బాట వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.మీడియా సమావేశంలో జాగృతి నాయకులు జాగృతి జనం బాట అనే వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మహిళా అధ్యక్షురాలు నూకల రాణి,కూతాడి కుమారస్వామి, ఓని సదా నందం, కేమ సారం రమేష్, శ్రుతి, మల్లేష్, సంతోష్,సంతోష్, భరత్, కిషోర్,మంజుల స్వాతి,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**ఫిర్యాదుల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ప్రారంభం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ వరి ధాన్యం కొనుగోల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొను గోలు



సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌర సరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

**ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలుబైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లారక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ**

**వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 28:**

వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

**ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో....**

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

**ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా....**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వ ర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలో ని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథబాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# నా ఊరు నా మట్టి కవిగా తయారుచేసింది

**శ్వాస నా మట్టి వాసన**
**కవిత్వానికి నిలువెత్తు రూపం పెద్దిరెడ్డి గణేష్**
**గానగాత్రం కవిత్వం ద్వితీయ ముద్రణ పునః ఆవిష్కరణలో**
**తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

నా ఊరు నా మట్టి తనను కవిగా తయారుచేసిందని శ్వాస నా మట్టి వాసన అని కవిత్వానికి నిలువెత్తు రూపం పెద్దిరెడ్డి గణేష్ అని తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ సెమినార్ హాల్లో సభాధ్యక్షులు మీలా మహదేవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మన వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ పుట్టిన రోజు సందర్భంగా సకల బంధాల జీవన మాధుర్యం గానగాత్రం కవిత్వం ద్వితీయ ముద్రణ పునః ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పెద్దిరెడ్డి గణేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. కవిత్వాన్ని ఇచ్చింది ఊరని, నా ఊరుకు నా మట్టికి పురస్కారాన్ని అంకితం చేస్తున్నానని తెలిపారు. 12 సంవత్సరాల తర్వాత గాన గాత్రం పునః ఆవిష్కరణ అవసరం అనిపించిందని దీనిలో తాజాగా ఉండే కవితలు నేటి సమాజాన్ని మేల్కొ ల్పడానికి చైతన్య పరచడానికి, ఎంతో ఉపకరిస్తుందని పండితులకు కవి ప్రియు లకు చేరువయ్యేది గానగాత్రమనితెలిపారు. కవి హృదయాన్ని ఆవిష్కరించగల వ్యక్తి వి వాదరహితుడు అందమైన కవిత్వం, కవిత్వానికి నిలువెత్తు




రూపం, సామాన్యుడి పక్షం పెద్దిరెడ్డి గణేష్ కే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా మనవికాస వేది క అధ్యక్షులు, పెద్దిరెడ్డి గణేష్ మాట్లా డు తూ నాన్న ఎందుకో వెనకబడ్డాడు రచ యిత ప్రకాష్ నాయుడు రచించిన కవిత ప్రపంచవ్యాప్తంగా ప్ర ముఖ నటుడు తని కెళ్ల భరణి ద్వారా ఆదరణ పొం దటం గొప్ప శుభ పరిణామమని అన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కవులు, కళాభి మానులు, మేధావులు హాజరు కావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత ప్రకాష్ నాయుడు, పెరుమాళ్ల ఆనంద్, వేముల వెంకటేశ్వర్లు, గండూరి శంకర్, తోట శ్యామ్, కక్కిరేణి చంద్రశేఖర్, అప్పం శ్రీనివాసరావు, బోనగిరి భాస్కర్, ఏపూరి శ్రవణ్ కుమార్,బొలిశెట్టి మధు, జీవి, చిట్టిపాక వీరయ్య, గేల్లి అంజలి ప్రసాద్ కవితా ప్రియులు, సుధా బ్యాంక్ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ లాడ్జిలలో విచ్చలవిడిగా అసాంఘిక కార్యకలాపాలు

**వ్యభిచార గృహాలుగా మారిన ప్రైవేటు లాడ్జిలు**
**కాల్ గర్ల్స్ ను రప్పించి సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు లాడ్జి నిర్వాహకులు**
**లాడ్జిల వైపు కన్నెత్తి చూడని పోలీసు అధికారులు**
**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ లాడ్జింగ్ నిర్వాహకులు**

మంత్రాలయం, అక్టోబర్ 28 (నీలగిరి వార్త )

దక్షిణ భారతదేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం ముత్రాలయంలో రోజు వేదమంత్రాలతో, భక్తులతో పులకించాల్సిన ఈ క్షేత్రంలో ఆసాంఘిక కార్యకలాపాలు విచ్చల విడిగా సాగుతున్నాయి. రోజుకు వందల సంఖ్యలో కాల్ గర్ల్స్ ప్రైవేట్ లాడ్జీలలో బస చేసి పాడుపనులు చేసి ఆధ్యాత్మిక పవిత్రతను తుంగలో తొక్కుతున్నారు. దీనికి లాడ్జి రూములు ఇస్తూ పాడుపనులను ప్రోత్సాహం ఇవ్వడం గమనార్హం.అంతే కాదు కాల్ గర్ల్స్ లాడ్జిలలో వెళుతున్న ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో పోలీసు వ్యవస్థ ఉంది. కొంతమంది లాడ్జి నిర్వాహకులు కాల్ గర్ల్స్ ను రప్పించి విటుల ద్వారా అసాంఘిక కార్యకలాపాలు ప్రోత్సహించి సొమ్ము చేసుసుకుంటున్నారు. కాల్ గర్ల్స్ రూములు అద్దెకు ఇవ్వరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్న ఇక్కడ అధికారులు పట్టించుకోకపోవడంతో లాడ్జి నిర్వహకులు ఇష్టరాజ్యంగా రూములను అద్దెకు ఇచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్న కూడా పోలీసులు, రెవెన్యూ డిపార్ట్మెంట్ మాత్రం పట్టించుకోవడం లేదని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర సరిహద్దులు నుండి మంత్రాలయంకు వచ్చి ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనీ. సెక్స్ వర్కర్స్ అయితే ఆర్టీసీ బస్టాండ్ లో మాటువేసి బస్టాండ్ నుండి రాఘుమేద్ర కూడలి వరకు విటులను ఆకర్షించి రోడ్డు ప్రక్కన ఉన్న స్థానిక ప్రైవేట్ లాడ్జిలలో వ్యభిచారం నిర్వహిస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన పోలీసు అధికారులు విధులు నిర్వహించిన సమయంలో ఒక్క మైనర్ జంటలు గానీ, సెక్స్ వర్కర్లు గాని మంత్రాలయం రావడానికి భయపడేవారు. అప్పుడు ప్రతినిత్యం లాడ్జిలపై నిఘా ఉంచి దాడులు చేసి దొరికిన జంటలపై కేసులు నమోదు చేసి లాడ్జిలను సీజ్ చేసి కౌన్సెలింగ్ ఇచ్చి పంపేవారు.దీనితో అప్పట్లో రావడానికి భయపడేవారు అయితే ప్రస్తతం ఉన్న పోలీసు అధికారులు లాడ్జిలు వైపు కన్నెత్తి చూడకపోవడంతో మైనర్ జంటలు రావడం ఎక్కువైందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.. అలాగే పోలీస్ స్టేషన్ కు ఆనుకొని ఉన్న లాడ్జిలలో ఈ తతంగం జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరించడం గమనార్హం. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీసు, ఐసిడిఎస్ అధికారులు స్పందించి అసాంఘికకార్యకలాపాలను అరికట్టి మంత్రాలయం పవిత్రతను కాపాడాలని భక్తులు, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# ఎలాంటి నష్టం లేకుండా పటిష్ట చర్యలు ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు : మొంథా' తుఫాన్ నేపథ్యంలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు ప్రతి శాఖ అధికారులు ప్రజలకు అండగా ఉండాలని ఆదేశిం చమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు పట్టణంలో శ్రీనివా సపురంలో ఎమ్మెల్యే పర్యటించి కాలవ పూడికలు దగ్గరుండి తీయించారు అనంతరం గోదావరి గట్టు పైన ఉన్న భారీ వృక్షాలను విద్యుత్ తీగలకు అంతరాయం కలిగించే కొమ్మలను తొలగించమని ఆదేశాలు ఇచ్చారు. నందమూరి రోడ్లో గల కాలవ పూడికతీతలను పరిశీలించి నీరు నిలవ ఉండకుండా ఉండాలని అధికారులు ఆదేశించారు. అనంతరం పి. ఎమ్ఎమ్ ఎమ్ ఎమ్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాని పరిశీలించి అక్కడ ఉన్న శ్రీనివాస పురానికి చెందిన 90 మందికి దగ్గరుండి భోజనం వడ్డించి అనంతరం వారితో కలిసి భోజనం చేసిన శాసనసభ్యులు పునరావాస కేంద్రంలో ఉన్న సదుపాయాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా వరదకు గురయ్యే ప్రాంతాల ప్రజలకోసం పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశామని వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు ఆదేశించామని కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో నీరు నిలవ ఉండకుండా కాలువ



పూడికలు తీస్తున్నామని రైతులు ఆవు, గేదె, మేకలను సురక్షమైన ప్రాంతాల్లో ఉంచుకోవాలని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని ఊనగట్ల సొసైటీ అధ్యక్షులు బొల్లిన శివ నాగేంద్ర సిద్ధ దుర్గాప్రసాద్ ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ పట్టణ సీఐ విశ్వం ఎంఈఓ లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం...

మంత్రాలయం, అక్టోబర్ 28 (నీలగిరి వార్త)

మంత్రాలయం మండల కేంద్రంలోని మెడికల్ కళాశాలల పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి.. నీరు పేదలకు విద్యా వైద్యం దూరం చేయడానికే బాబు పీపీపీ విధానాన్ని తీసుకొచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవడం ఇది మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాలను రద్దు చేయడానికి ప్రజలందరూ కలిసి ప్రతి ఒక్కరూ కోటి సంతకాల సేకరణలో పాల్గొనాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులతో ఐదవ సారి అసెంబ్లీలో అడుగుపెడతానని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు జి భీమిరెడ్డి, మండల కన్వీనర్ సి విశ్వనాథరెడ్డి, నియోజకవర్గ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు దశరథ రెడ్డి , సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, అడ్వకేట్ గురుస్వామి, వైస్ సర్పంచ్ పరమేశ్వర స్వామి, బొంబాయి శివ, చిలకలదోన సర్పంచ్ గుజ్జుల నాగమ్మ, ఎంపీటీసీ అంజి,రఘు,వెంకటేష్ మరియు వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# "ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వము కట్టుబడిఉంది ఎమ్మెల్యే

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం మద్దూరు గ్రామ పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతుఫాను ప్రభావం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొవ్వూరు మండలంలోని మద్దూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంగళవారం రాత్రి కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తో కలిసి పరిశీలించారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు.ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న ప్రజల సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, ఆహారం వంటి అవసరమైన సౌకర్యాలను నిరంతరంగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే, ఆర్డీవో స్వయంగా పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన కుటుంబాలకు ఆహారం వడ్డించారు. ప్రజలతో మట్లాడి వారి అవసరాలు తెలుసుకున్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సర్పంచ్ ఉప్పులూరు బాబ్జి తహసిల్దార్ దుర్గా ప్రసాద్, జిల్లా ప్రత్యేక అధికారి ఎస్. సుభాషిణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:ది

పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంలో ఎల్లారెడ్డి డివిజన్ పోలీసు ఆధ్వర్యంలో ఉదయం 09.30 గంటలకు ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ నందు రక్తదాన శిబిరం నిర్వహించబడుతుంది ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా సమాజంలో రక్తదానానికి ఉన్న ప్రాధాన్యతను తెలియజేయడం, అత్యవసర సమయాల్లో అవసరమైన వారికి ప్రాణదానం చేయగల స్ఫూర్తిని కలిగించడం ముఖ్య ఉద్దేశ్యంగా కలదు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళా సంఘాలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రశంసాపత్రం (సర్టిఫికేట్) ఇవ్వబడుతుంది. రక్తదానం చేయదలచిన వారు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి 8712666233 నంబర్‌కి సంప్రదించగలరు.ప్రతి యువకుడు, ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం ద్వారా ఒక ప్రాణాన్ని రక్షించే అవకాశం వినియోగించుకోవాలని ఎల్లారెడ్డి పోలీసులు మనవి చేస్తున్నారు.




# జన్న సన్నిదిలో కోటి లింగాలను తీసే ముందు దర్గాను తొలగించాలి

**జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ విటీడిఏ వైస్ చైర్మన్ కు వినతి**
**బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ విటీడిఏ వైస్ చైర్మన్ వేములవాడ ఆలయంలో అభివృద్ధి పనుల్లో భాగంగా కోటిలింగాలను అక్కడి నుండి మార్చే ప్రయత్నం చేస్తున్నారు కానీ ఆలయ ప్రాంగణంలో ఇతర మతస్తుల నిర్మాణాలు కూడా ఉన్నవి వాటిని జరపకుండా కోటిలింగాలను జరపాలని ప్రయత్నం చేస్తున్నారు దీనివలన హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి కనుక ముందుగా దర్గాను తొలగించిన తర్వాత ఏ కార్యక్రమమైన చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మరియు సంతోష్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజు రెడ్డి జిల్లా కార్యదర్శి గొప్పడి సురేందర్రావు జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు మరియు సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావు కోడె రమేష్ మీరాల్కర్ బాలాజీ వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బురుగుపల్లి పరమేష్ సౌల క్రాంతి మరియు బిజెపి సీనియర్ నాయకులు గజబింకర్ చందు మరియు సురేష్ తదితరులు పాల్గొన్నారు



# పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సిరిసిల్లలో రక్తదాన శిబిరం

**రక్తదానం చేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు ఏడపెల్లి మహేష్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ప్రజా సేవలో సామాజిక బాధ్యతలో తన వంతు సేవను గుర్తిస్తూ వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ఎస్సై వెంకట్రాజం వేములవాడ పోలీసులు తదితరులు అభినందించారు





# అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు

**బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ**

**"దర్గా-కోటిలింగాల అంశంపై స్పష్టత ఇవ్వాలి" ప్రతాపరామకృష్ణ డిమాండ్ వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న క్షేత్రం వేములవాడలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న రీనోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోంది. కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.గత పది పదిహేను రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్న ఆయన, "మేము వాటికి వ్యతిరేకం కాదు. అయితే కనీసం భక్తులకు రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలని మే 14న బంద్ సమయంలో అఖిలపక్ష కమిటీ తరఫున ఇదే డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు దేవాదాయ శాఖ సెక్యులర్ శాఖనా? లేక మతపరమైన శాఖలా?" అని ప్రశ్నించిన ప్రతాపరామకృష్ణ, "పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు.వేములవాడలో హిందూ ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామర స్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసు కుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభి ప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరి ంచాల న్నారు. దేవా దాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలి లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండ దన్నారు ఇది కేవలం బీజేపీ సమస్య కాదు హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం అవసరమైతే మళ్లీ వేముల వాడ బంద్ పిలుపునిస్తామని ప్రతాపరామకృష్ణ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ అధ్య క్షులు రాపెల్లి శ్రీధర్ రేగుల మల్లికార్జున్ సంటి మహేష్ వివేక్ రెడ్డి సాయి బిల్లాకృష్ణ మహంకాళి శ్రీనివాస్ రేగుల రాజ్ కుమార్ రేనీకిందిఅశోక్ కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగదనం సహారా ఫౌండేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు

**డాక్టర్ షేక్ మహబూబ్ వలి నియామకం**

మార్కాపురం అక్టోబర్ 29
నీలగిరి వార్త ప్రతినిధి.



మార్కాపురం యోగదనం సహారా సమితి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుదిగా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి."నేతృత్వ అనుభవం, మీ యొక్క విజయాలు, మరియు సామాజిక సేవ రంగంలో మీరు చేస్తున్న సేవలను గమనించి యోగదనం సహారా సమితి ఫౌండేషన్ కమిటీ మీకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగదనం సహారా సమితి రాష్ట్ర అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు అధికారిక ప్రకటన పంపించారు".మరియు మీ యొక్క నేతృత్వంలో యోగదనం సహారా సమితి ఫౌండేషన్ బాగా అభివృద్ధి చెందుతుందని మేము ఆశిస్తునం అని పేర్కొన్నారు, 2 సంవత్సరాలు అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.10 రాష్ట్రాల అధ్యక్షులు ప్రకటించడం జరిగింది అందుల్లో నాపేరు ఉండడం చాలా సంతోషంగా ఉంది.నామీద నమ్మకంతో ఈబాధ్యతలు ఇచ్చిన యోగదనం సహారా సమితి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారికి నాయొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నాను.యోగదనం సహారా సమితి ఫౌండేషన్ అభివృద్ధి చెందడానికి నావంతు కృషి చేస్తాను.

## ఎఫ్రాయిము గ్లోబల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి అచ్చయ్య పాలెం పాస్టర్ తిమోతి రేవతి బర్న బాస్ ప్రమాద వశాత్తు యాక్సిడెంట్ అయి బలమైన గాయాలతో కొయ్యలగూడెం ప్రయివేటు హాస్పిటల్ చేరియుండగా ప్రమాద వార్త వినిన వెంటనే హాస్పిటల్ కి వెళ్లి దర్శించి ధైర్య చెప్పి ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %౨% చైర్మన్ మరియు ఎల్ సి ఓ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ బిషప్ డా గెడ్డం. విలియమ్స్ మరియు వారి కుమారులు డా. మనష్షే బాబు వెళ్లి ఆపదలో ఉన్న బర్నబాస్ కి కాలు ఆపరేషన్ నిమిత్తం 20,000/- రూ. లు అందించి, భరోసానిచ్చిరు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రోటక్షన్ మహిళ కమిషన్ చైర్మన్ కండవల్లి లక్ష్మి , జనసేన పార్టీ నాయకులు న్యాయవాది తొర్లపాటి. శీతల్ పాల్గొన్నారు.



## దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 150 మందికి అన్నదాన కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు డాక్టర్ మూర్తి (మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటీ నర్సింగ్ హెూమ్ ) వారు అందించిన ఆర్థిక సహాయం తో 150 మంది పేదవారికి భోజనాలు కొవ్వూరు వాత్సల్య వృద్ధాశ్రమానికి, గోష్పాదా క్షేత్రం దగ్గర ఉన్న పేదవారికి, రాజమండ్రి పుష్కర్ ఘాట్ దగ్గర ఉన్న పేదవారికి, రుతు వృద్ధాశ్రమానికి, గుడ్ కేర్ ఓల్డ్ ఏజ్ హెూమ్ కి భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, తొర్లపాటి రాజీవ్, సాధనాల కిషోర్, ధర్మతేజ లు పాల్గొన్నారు




## పంట పొలాలను పరిశీలించిన తలారి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మొంథా తుఫాన్ కారణంగా తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను కొవ్వూరు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి తలారి వెంకట్రావు నాయకులతో కలిసి పరిశీలించారు. తుఫాను కారణముగా రైతు కి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం కూడా ఎక్కువగా కనబడుతోందని ఇప్పటికే చాలా చోట్ల ఇప్పటికే పంట వందల ఎకరాల్లో నేల వాలిందని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తలారి వెంకట్రావు కోరారు. ముందు నుంచి తుఫాను ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ చెప్పిందని, కోత దశ కు వచ్చిన పరిస్థితిలో తుఫాను ప్రభావం వల్ల వర్షం కోయటనికి కూడా అవకాశం లేకపోయిందని రైతులు పేర్కొన్నారు. పెద్దేవం లో భారీగా పడిపోయిన వరి పంటను స్థానిక రైతులతో కలిసి సందర్శించారు.



## పుస్తె మట్టెలు పంపిణి చేసిన కరీంనగర్ ఆర్యవైశ్య నేతలు..

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త :

వీణ వంక మండలం బొంతు పల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆర్య వైశ్య కుటుంబానికి చెందిన అమ్మాయి నవ్య వివాహం నవంబర్ 1 తేదీన నిశ్చయించడం కావడంతో , ఆ నిరుపేద నిరుపేద వివాహ కుటుంబానికి సహాయం చేయడానికి కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య నేతలు ముందుకు వచ్చారు .కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ దాతల సహకారం తో కరీంనగర్ లోని వైశ్య భవన్ లో పెళ్లికూతురు కి చీర, పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా. రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇకముందు కూడా చేస్తామని తెలిపారు,మమ్మల్ని ప్రోత్సాహస్తూ సహాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, బొడ్ల శ్రీరాములు, తిరుపతి, అలెంకి సంతోష్ రాజ్, సంతోష్, కిరణ్ కుమార్ తో పాటు అమ్మాయి బంధువులు పాల్గొన్నారు..



## ఆంజనేయ స్వామి దేవాలయంలో జన్మదిన వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని చెరుకు ఫణి హాస్ జన్మదిన పురస్కరించుకొని పట్టణంలోని తులచమ్మ కుంటలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించి ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. చిరంజీవి ఆశీర్వదిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించిన పురోహితులు ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా భక్తులకు మధ్యాహ్నం బిక్షను ఏర్పాటు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి మాలధారణ గావించిన గురుస్వాములు చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి గిరి స్వామి, గణేష్ స్వామి, కుంభం శ్రీనివాస్ గౌడ్ స్వామి, హతిరాం స్వామి, నగేష్ స్వామి, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.



## వర్షపునీటిలో మునిగిన గిరిజన కాలనీ

నెల్లూరు,నీలగిరి వార్త ప్రతినిధి

కోవూరు మండల పరిధిలోని పోతిరెడ్డి పాలెం చంద్రశేఖరపురం గిరిజన కాలనీ వర్షపు నీటితో మునిగి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా కాలనీ మొత్తం మడుగులా మారిపోయింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు లబోదిబో మంటున్నారు. చిన్నారులు, వృద్ధులు నీటిలో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక సాయం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని వసతులు ఏర్పాటు చేశామని మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు కొవ్వూరు లో పి. ఎమ్ఎమ్ఎమ్ఎమ్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రంలో కొవ్వూరు టోల్గేటు వద్ద శ్రీనివాసపురం ముంపు ప్రాంతాల నుంచి 90 మందిని పునరావస కేంద్రంలో ఉంచారు. మంగళవారం పునరావాస కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి సందర్శించి అక్కడున్న ప్రజలను వారికి అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్ పర్సన్ భావన రత్నకుమారి విలేకరులతో మాట్లాడుతూ మొంథా తుఫాను నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ పునరావస కేంద్రంలో 90 మందిని తరలించి వారికి కావాల్సినటువంటి వైద్యం,ఆహారం, మంచినీళ్లు సౌకర్యాలు కల్పించామని అవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని అని అన్నారు.



## మొంథా తుఫాన్ ఎఫెక్ట్ రైతులకు తీవ్ర నష్టం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మండలాల్లో ఈదురు గాలులు తీవ్రత పెరిగి వరిపొలాలు నేలను తాకాయితాళ్లపూడి మండలం మలక పల్లిగ్రామంలో రఘు వీర్రాజు ఎనిమిది ఎకరాల వరిపొలం నేలమట్టం కావడంతో ఆవేదన వ్యక్తం చేశాడు అప్పు చేసి మరి పెట్టుబడి పెట్టామని అప్పులు తీరే దారి లేదని ఈ సమస్యల నుండి బయటపడే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.



## ఐ.పంగిడి గ్రామ రోడ్లు డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

ఐ పంగిడి పంచాయతీ దేచర్ల గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా మరియు కూటమి ప్రభుత్వం ద్వారా సొంత స్థలం నందు హౌసింగ్ కాలనీ కొరకు దరఖాస్తు చేసుకొనుటకు గ్రామలో అర్హులైన వారికి కావలసిన డాక్యుమెంట్స్ గురించి వివరించిన గ్రామ సచివాలయం సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు డ్రైన్లను రోడ్లను పరిశీలించి వాటిని త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి కళ నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఐ పంగిడి దేచర్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ఫోర్త్ వార్డు మెంబర్ బొల్లా నాగరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ చౌటుపల్లి వీర్రాజు జొన్నకూటి గంగాజలం కొనకళ్ళ రాజేష్ ఆతుకూరి నాగేంద్ర వీరమల్ల సూర్యం కోమటి సత్యనారాయణ గరిసికోటి వెంకటేశ్వర్లు గుడాల పోసియ్య కందుబోయిన నాగేశ్వరరావు నామాల పండు తదితరులు పాల్గొన్నారు.

